


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 144 వెల : 4 శుక్రవారం 09 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు


- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్





/హైదరాబాద్,మే8: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపుని చ్చారు. చెరువులు కనుమరుగైతే మన మను గడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగ పడుతుందని తెలంగాణ

వివరాలు 2లో



- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

/న్యూఢిల్లీ, మే 08: ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి

వివరాలు 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



/ఖమ్మం,మే8: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని

వివరాలు 2లో



## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

/సూర్యాపేట,మే8: జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి

వివరాలు 2లో

# నగరంలో హైఅలర్ట్...



/హైదరాబాద్,మే8: ఈ నెల 10వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రారంభ వేడుకలు నిర్వహించనున్న గచ్చిబౌలి స్టేడియంను ఆధీనం చేసుకున్న పోలీసులు అనువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకో వడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పోటీలో పాల్గొనే అందగత్తెలు రాష్ట్రం లోని పలు ప్రాంతాలను సందర్శించనుం డడంతో ఆయా ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరు పర్యటించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. పోటీల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. పోటీలో పాల్గొనేందుకు 120 దేశాలకు చెందిన అందెగత్తెలు ఇప్పటికే నగరానికి వచ్చారు. వారికి స్టార్ హోటళ్లలో బస ఏర్పాటు చేశారు, హోటళ్ల వద్ద, వారు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పోలీసులు భారీగా భద్రతను ఏర్పాటు చేశారు. సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజారావు భూపాల్ పోటీలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలకు

వివరాలు 2లో



## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

/హైదరాబాద్,మే8: రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఆధార్ కార్డు చూపిస్తే వారికి జీరో టికెట్ జారీ చేసి ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే చాలా ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు అప్డేట్ చేయించిన ఆధార్ చూపిస్తేనే జీరో టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు

వివరాలు 2లో

## కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు



/హైదరాబాద్,మే8: నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నదని మండిపడ్డారు. పెండ్లి పేరుచెప్పి పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటాలు పక్కనబెట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. 'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురాన్ని లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం. కొండంత సంతోషం తో హైదరాబాద్‌కు రావడం,

వివరాలు 2లో

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



/న్యూఢిల్లీ,మే8: భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ-హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హోటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అను మతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శి స్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించా మని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతు న్నది. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయ డం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అంద జేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ప్రచార ఆర్భాటం పక్కన బెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు వెంటనే నియమక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ప్రతిభ చాటి, ఏఈ, జేటీవోలుగా నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు.'

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### - 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

/హైదరాబాద్,మే8: ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయ వాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు

**ఉగ్రవాదులు భారత్ వైపు చూస్తే నూకలు చెల్లినట్టే**

**హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న సీఎం**

/హైదరాబాద్,మే8: భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు ఉందన్నారు. భారత వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉనికి లేకుండా చేయగలరని అన్నారు. భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరని, భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే అన్నారు. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు. భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వ డానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యో గులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికు లకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే అన్నారు. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే అని అన్నారు. శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం అని, పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే అన్నారు. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని



కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరు కుంటున్నారని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకు ంటున్నారని పేర్కొన్నారు. మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉందన్నారు. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్ అంటూ ముగించారు. ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచ రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపా యాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదా య నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైె విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే టీఆర్‌ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికం కాదు : వీసీ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)



ఇదే విషయంపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను ప్రశ్నించారు. తెలంగాణాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు జీరో టికెట్ కోసం ఆధార్ ఉంటే చాలా..? ఖచ్చితంగా అప్డేట్ ఆధార్ కావాలా..? దయచేసి నిర్ధారించండి అని సజ్జనార్‌ను సదరు ప్రయాణికుడు కోరారు.

# నాంచారమ్మ జాతరకు సౌకర్యాలు కల్పించాలి

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం**
**ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి**



**ములుగు ప్రతినిధి మే 08**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా నాంచారమ్మ జాతర జరుపుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ కి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. సందర్భంగా తెలంగాణ ఆదివాసి ఏరుకుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత 812 సంవత్సరాల క్రితం ఎరకల నాంచారమ్మ పంచకూటాలయం రామాంజపురం గ్రామంలో పంటల పంటపొలాల మధ్య ఉందని అన్నారు. నాంచారమ్మ జాతర గత ఎనిమిది సంవత్సరాల నుండి నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత సంవత్సరం జాతరకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై పూజలు నిర్వహించారు అని అన్నారు. అక్కడికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం, వైద్యం , భోజన వసతి, రోడ్డు సౌకర్యం చేయించాలని తెలిపారు. వారి వెంట తెలంగాణ ఆదివాసి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు సల్ల బాబు తదితరులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్ల పంపిణీ







**ములుగు ప్రతినిధి మే 08** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ జవహర్ నగర్ గ్రామాలలో గత వారం రోజుల కిందట భారీ వర్షాలకు ఇంటి పైకప్పు గాలులకు కొట్టుకపోగా వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య ఆదేశాల మేరకు ఈరోజు వారి ఇంటి వద్దకే టార్పాలిన్ కవర్లు రెడ్ క్లాస్ సొసైటీ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ములుగు రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ చుంచు రమేష్ కోశాధికారి సిరూప సతీష్ జిల్లా సభ్యులు మహిపాల్ రెడ్డి నర్సాపూర్ కారోబార్ చెవుల రాజయ్య పాల్గొన్నారు.

# ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుళ్లలో మరణించిన ముగ్గురు పోలీసులకి మంత్రి సీతక్క ఘన నివాళులు





**వరంగల్ మే 08**
వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క మరణించిన పోలీసుల కుటుంబాలను ఓదార్చిన మంత్రి సీతక్క

# చక్కెర తినడం మానేస్తే మన శరీరంలో జరిగే అద్భుతమైన మార్పులు ఇవే..!



చక్కెర..ఇది లేకుండా మనం అసలు ఉండలేము. నిత్యం ఏదో ఒక రూపంలో దీన్ని తీసుకుంటూనే ఉంటాము. ఉదయం నిద్ర లేస్తే తాగే కాఫీ, టీ మొదలు రాత్రి తాగే పాల వరకు చాలా మంది చక్కెరను తీసుకుంటారు.కానీ చక్కెరను అతిగా తీసుకోవడం ఆరోగ్యానికి హాని చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చక్కెర మన నిత్య జీవితంలో ఒక భాగం అయిపోయింది. కానీ దీన్ని తీసుకోకుండా ఉంటే అనేక లాభాలు పొందవచ్చని వారు అంటున్నారు. కనీసం నెల రోజుల పాటు కఠినంగా చక్కెర లేని డైట్‌ను పాటించాలని, అప్పుడు చక్కెర అంటేనే వద్దు అనే భావనకు వస్తారని అంటున్నారు. అయితే చక్కెర తినే అలవాటును మానుకోవడం అంత సులభం ఏమీ కాదని వారు చెబుతున్నారు.ఈ లక్షణాలు కనిపిస్తాయి..చక్కెర తినడాన్ని మాను కుంటే మన శరీరంలో అనేక మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా ప్రారంభంలో తీపి పదార్థా లు అంటే యావ ఎక్కువగా ఉంటుంది. వాటిని తినలేకపోతున్నామనే భావన కలుగుతుంది. ఈ దశలో టెంప్ట్ అయ్యారంటే మళ్లీ కథ మొదటికి వస్తుంది. కనుక చక్కెరను ఈ దశలో ఎంత వీలైతే అంత వరకు నియంత్రించాల్సిందే. అప్పుడే పాజిటివ్ ఫలితాలు వస్తాయి. తరువాత కొందరికి తలనొప్పి కూడా వస్తుంది. తీపి తినలేకపోతున్నామనే ఆందోళన కారణంగా వచ్చే ఒత్తిడి అది. అందుకనే తలనొప్పి వస్తుంది. కనుక ఇలా జరిగినా కూడా విచారించకూడదు. అలాగే చక్కెర తీసుకోవడం మానేసిన వారిలో అలసట, శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. ఇది కూడా మామూలు విషయమే అని వైద్య నిపుణులు అంటున్నారు.అద్భుతమైన ఫలితాలు.. చక్కెర తీసుకోవడం మానేస్తే కొందరికి విసుగు వస్తుంది. ప్రతి విషయానికి చికాకు పడుతుం టారు. ఏకాగ్రత లోపిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గినట్లు ఫీలవుతారు. వికారంగా కూడా అనిపిస్తుంది. నిద్ర పట్టదు. ఆందోళన కూడా ఉంటుంది. ఇవన్నీ చక్కెర మానేసిన ఆరంభంలో కనిపించే లక్షణాలు.వీటన్నింటినీ తట్టుకుని స్థిమితంగా ఉంటే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. చక్కెర మానేసిన తరువాత కొద్ది రోజులకు ఆయా లక్షణాలు కూడా పూర్తిగా తగ్గిపోతాయి. అప్పుడు మీ శరీరంలో అసలు మార్పులు మొదలవుతాయి. ముఖ్యంగా శరీరంలోని కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గుతారు. శరీరంలోని శక్తి స్థాయిలు పెరుగుతాయి. మీరు అంతకు ముందు ఎన్నడూ లేనంత యాక్టివ్‌గా ఫీలవుతారు.అనేక వ్యాధులకు చెక్..చక్కెర తీసుకోవడం మానేశాక షుగర్ లెవల్స్ పూర్తిగా కంట్రోల్‌లోకి వచ్చేస్తాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు అయితే మరికొద్ది రోజులకు డాక్టర్ సలహాతో మెడిసిన్‌ను తీసుకోవడం క్రమంగా మానేయవచ్చు కూడా. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం చక్కెర తినడం మానేసిన వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తేలింది. చక్కెర తీసుకోవడం ఆపేస్తే చర్మం కూడా మరమ్మత్తులకు గురవుతుంది. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా రక్షించబడ తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన ఉండవు. లివర్‌లో ఉండే కొవ్వు క్రమంగా తగ్గిపోతుంది. మీరు తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా చక్కెర తినడం మానేసిన 30 రోజులకు మీ శరీరంలో అద్భుతమైన మార్పులు చోటు చేసుకోవడాన్ని గమనించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# ఎర్లీ బర్డ్ ఆఫర్ లో ఆస్తి పన్ను వసూలు చేయడంలో రామగుండం నగర పాలక సంస్థ ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లతో పోలిస్తే ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచింది

**8బిమే న్యూస్ నైన్ పెద్ద పెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది . ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30 తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రథమ స్థానంలో , రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థలలో నాలుగవ స్థానంలో నిలిచింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెస్మెంట్లు ఉండగా మొత్తం పన్ను డిమాండ్ రూ 19 . 14 కోట్లు ఉంది. ఇందులో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండి రూ 9.7 కోట్లు వసూలయింది. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ గా



వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేయడంతో స్వల్ప వ్యవధిలోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ . ఓ . ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , వార్డు అధికారులు , బిల్ కలెక్టర్లను రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి , కమిషనర్ అభినందించారు.

# ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం.....

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి.....**

**నర్సంపేట, మే 08,( న్యూస్ 9 ):** నర్సంపేట పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని, సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటేసుజాతలాంటి కొంతమంది, అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.
26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు ?
ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది, కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా ?



సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల ? సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని,సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం అని హెచ్చరించారు.ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం,దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు, మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలీ

**ఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కి వినతిపత్రం...**
**ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడు , భాష బోయిన సంతోషం.....**

**హనుమకొండ, మే 08, ( న్యూస్ 9 )**ఈ విద్యా సంవత్సరముఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు వివరిస్తూఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్ కి వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడు , భాష బోయిన సంతోషం మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జీవో నెంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్బన్ లో, రూరల్ లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలని, పెంచుకోవలసి వస్తే కలెక్టర్ డిఇఓ.. పేరెంట్స్ కమిటీ నిర్ణయ అధికారం మేరకు మాత్రమే ఫీజులు పెంచుకోవడానికి “జీవో” నెంబర్ 42 సూచిస్తుందని,ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు అర్హత ఉందని దీన్ని ప్రతి సంవత్సరం తుంగలో తొక్కి 10 నుండి 20% వరకు ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని దీనిపై ఈ విద్యా సంవత్సరం దృష్టి సారించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని దాంతోపాటు...
జిల్లా కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు లేని, స్కూల్ గ్రౌండ్, విశాలమైన తరగతి గదులు, వెంటిలేషన్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వాష్ రూమ్స్, అర్హత గల టీచర్స్,
ఇట్లాంటి అంశాలలో విద్యా సంవత్సరం మానిటరింగ్ చేయాలని దాంతోపాటు జీవో నెంబర్ 1,10,92,42 .. ప్రభుత్వ జీవోలను పగడ్బందీగా అమలు చేసి, డీజీ, ఒలంపియాడ్, ఈటెక్నో, ప్రభుత్వ అనుమతి లేని తోక పేర్లను తొలగించాలని, ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేసి



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో అనుమతులేని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ముందు ప్రత్యక్షంగా ధర్నాలకు దిగుతామని వారు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కామ్రేడ్ జ్యోతి పాల్గొన్నారు.

# రైతు బజార్లో వినియోగదారునికి అవగాహన కల్పిస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు

**తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో**
**వినియోగదారులకు, వర్తకులకు అవగాహన సదస్సు**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** తూనికలు కొలతలు శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ లో వినియోగదారులకు మరియు వర్తకులకు లీగల్ మెట్రోలజీ అధికారులు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి.శివశంకర్ మాట్లాడుతూ వినియోగదారులు కూరగాయలు, నిత్యవసర సరుకులు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని, అందుకు వాడే కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి స్టాంపింగ్ కు పంపించి తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. పల్నాడు జిల్లా



విజిలెన్స్ కమిటీ మెంబర్ పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారునికి ఉందని, తూకాలలో తక్కువ గనక ఉంటే నేషనల్ కన్స్యూమర్స్ హెల్ప్ లైన్ నంబర్ 1915 కి లేదా సంబంధిత అధికారులకు లేదా వినియోగదాల సంఘ ప్రతినిధులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే ప్యాక్ చేసిన వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటి పై ప్యాకెడ్ కమొడిటీస్ రూల్స్ ప్రకారం ముద్రలు సక్రమంగా వున్నది లేనిది, తయారీ తేదీ, గడువు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి. మొదలగునవి సక్రమంగా ముద్రించినది లేనిది తనిఖీ చేసి కొనుగోలు చేయాలన్నారు. తూనికలలో తేడా వున్న 1915 కి గాని, సంబంధిత అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు. రైతు బజార్లో వ్యాపారం నిర్వహిస్తున్న వర్తకులకు, వినియోగదారుకు వస్తువులు కాటా వేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఇంచార్జ్ మురికిపూడి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ విక్రమ్, రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి మిగిలిన అన్నాన్ని మరుసటి రోజు తింటున్నారా..? అయితే ఆరోగ్యానికి ఎంత ప్రమాదమో తెలుసా..?

దక్షిణ భారత దేశ ప్రజలకు అన్నం ప్రధాన ఆహారం. దీన్ని ఆయా ప్రాంతాల వారు వివిధ రకాలుగా వండుకుని తింటుంటారు. పలు ఆసియా దేశ వాసులు కూడా బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ మనలో చాలా మంది రాత్రి పూట మిగిలిన అన్నాన్ని మరుసటి రోజు ఉదయం లేదా మధ్యాహ్నం తింటుంటారు.ఫ్రిజ్‌లో పెట్టి వేడి చేసి మరీ తింటారు. అన్నం ఎక్కువగా మిగిలితే దాన్ని పడేసేందుకు మనసు ఒప్పుకోదు. కనుక దాన్ని మళ్లీ వేడి చేసి లేదా తాళింపు వేసి, పులిహోర లేదా ఫ్రైడ్ రైస్ వంటివి చేసి తింటారు. కానీ ఇలా మిగిలిపోయిన అన్నాన్ని తినడం చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది..
మిగిలిపోయినఅన్నంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. బేసిలస్ సెరియస్ అనే బ్యాక్టీరియా అన్నంలో అమాంతం పెరుగుతుంది. అలాంటి అన్నాన్ని తింటే ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుంది. ఈ బ్యాక్టీరియా అంత త్వరగా చావదు. అన్నాన్ని ఫ్రిజ్ లో ఉంచినా, వేడి చేసినా కూడా ఈ బ్యాక్టీరియా అంత త్వరగా చనిపోదు. పైగా ఇది సమయం గడిచే కొద్దీ వృద్ధి చెందుతుంది కనుక అలాంటి అన్నాన్ని తింటే శరీరానికి విషంగా మారుతుంది. మిగిలిపోయిన అన్నాన్ని తినడం వల్ల శరీరంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఇది కొందరిలో ఫుడ్ పాయిజనింగ్‌ను కలిగిస్తుంది. అలాగే కొందరిలో పలు అనారోగ్య లక్షణాలు కనిపిస్తాయి.వాంతులు, వికారం..మిగిలిపోయిన అన్నాన్ని తింటే కొందరికి వికారంగా ఉంటుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయి. ఈ లక్షణాలు మొదలైన తరువాత 6 నుంచి 15 గంటల వరకు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ఈ లక్షణాలు తగ్గేందుకు 24 గంటల సమయం కూడా పడుతుంది. కానీ అంతకు మించినా కూడా ఈ లక్షణాలు కనిపిస్తుంటే మాత్రం వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. అయితే అన్నాన్ని వండిన వెంటనే చాలా సేపు అలాగే ఉంచకుండా వెంటనే తినేయాలి. అన్నం వేడిగా ఉన్నప్పుడు తింటేనే అందులో ఎలాంటి బ్యాక్టీరియా ఉండదు. కనుకనే ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని వైద్యులు చెబుతుంటారు.అలాగే మీ కుటుంబానికి ఎంత అన్నం సరిపోతుందో అంతే వండుకుని తినడం మంచిది. దీంతో కాస్తంత మిగిలినా ఏమీ కాదు. ఎవరు ఎంత తింటారు అన్న విషయం తెలుసుకుని మరీ వండితే అన్నం మిగిలిపోకుండా చూసుకోవచ్చు.ఇలా నిల్వ చేయవచ్చు..అన్నం వండిన తరువాత సమయం గడిచే కొద్దీ అందులో బ్యాక్టీరియా పెరుగుతూనే ఉంటుంది. కాబట్టి అన్నాన్ని వండాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తింటేనే మంచిది. అన్నాన్ని వండిన తరువాత తినడం ఆలస్యం అవుతుంది అనుకుంటే వెంటనే చల్లార్చి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ఉష్ణోగ్రత 5 డిగ్రీల కన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.తరువాత అన్నాన్ని బయటకు తీసి వేడి చేసి వెంటనే తినాలి. మళ్లీ ఆలస్యం చేయవద్దు. ఇలా అన్నాన్ని సురక్షితంగా నిల్వ చేసి తినవచ్చు. అలాగే కొందరు అన్నాన్ని పదే పదే వేడి చేసి మరీ తింటారు. ఇది ఆరోగ్యానికి అసలు మంచిది కాదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎసీబీ వలలో టీజీఎస్పీడిసిఎల్ లో లైన్మెన్

**హైదరాబాద్ , :** అంబర్‌పేట్, గోల్నాక సెక్షన్ టీజీఎస్పీడిసిఎల్ లో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న వి.శివ మల్లేష్ లంచం తీసుకున్నకారణంగా ఎసీబీ వలలో చిక్కుకున్నారు. అంబర్ పెట్ కు చెందిన పి.సంతోష్ షాప్‌కి వాణిజ్య విద్యుత్ కనెక్షన్‌ను అందించడానికి లైన్‌మెన్ వి.శివ మల్లేష్ హైదరాబాద్ సిటీ రేంజ్ యూనిట్ 2 ద్వారా రూ.50 వేలు డిమాండ్ చేయడంతో పి.సంతోష్ రూ. 30,000 లంచం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న ఎసీబీ అధికారులు అధికారికంగా ఆదరణ చూపినందుకు అతనిని పట్టుకున్నారు. ఫిర్యాదుదారు యొక్క పాత ఎలక్ట్రిక్ మీటర్‌లో ఆరోపించిన అవకతవకలకు సంబంధించి ఏదైనా బలవంతపు చర్య తీసుకోకుండా". నిందితుడైన అధికారి తన పబ్లిక్ డ్యూటీని సరిగ్గా ,నిజాయితీగా నిర్వర్తించాడు. వి.శివ మల్లేష్, పి.సంతోష్ లను అరెస్టు చేసి పీఆర్ఎల్ ముందు హాజరు పరిచారు. ఎస్పీఈ, ఎసీబీ కేసులకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్ నాంపల్లిలోని కోర్టు. కేసు విచారణలో ఉంది. ఎవరైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని



ప్రజలను అభ్యర్థించారు. ఎసీబీ తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్



(తెలంగాణ ఎసీబీ), గతంలో ట్వీటర్ (ఏతెలంగాణ ఎసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చు.

## పౌరులకు మెరుగైన సేవలను అందించడంలో

# ఉత్తమ పోలీస్ స్టేషన్ గా బాలానగర్

**సైబరాబాద్ :** పౌరులకు మెరుగైన సేవలను అందించడంలో బాలానగర్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైంది. తెలంగాణ పోలీస్ శాఖ ఎన్నో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలలో భాగంగా పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారుల తో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది. ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ ఆఫీస్ ప్రతినిధులు రాష్ట్ర పరిధి లో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఏంపిక చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు విలేకరులతో మాట్లాడుతూ సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైందని తెలిపారు. తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుపరుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రా యం



తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ను ప్రవేశపెట్టినట్టు సీఐ పేర్కొన్నారు. రాష్ట్రంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనత సాధించడం లో సైబరాబాద్ సిపి, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నెల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు. పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిషు, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పనితీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సహాయం అందించడంలో కీలక పాత్ర తెలంగాణ గవర్నర్









**హైదరాబాద్, మే 08, :** ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలంగాణ గవర్నర్ కోరారు. హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో గురువారం జరిగిన ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం , ప్రపంచ తలసేమియా దినోత్సవం 2025ను పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం ఇతివృత్తమైన "మానవత్వం వైపు" ను ఆయన నొక్కిచెప్పారు. 1920లో ప్రారంభమైనప్పటి నుండి అచంచలమైన మానవతా సేవకు తెలంగాణ రాష్ట్ర శాఖ అయిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ను ప్రశంసించారు. బలహీన వర్గాలకు సేవ చేయడానికి , మానవ గౌరవాన్ని నిలబెట్టడానికి సమాజంలోని అన్ని వర్గాలలో స్వచ్ఛంద సేవ అవసరం పెరుగుతోందని కూడా ఆయన నొక్కి చెప్పారు. సమాజం కరుణ, సంఘీభావం,లోతైన మానవతా భావనతో వ్యవహరించాలన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో 45,000 మందికి పైగా సభ్యులతో, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం,వైద్య,ఆరోగ్య సేవలను విస్తరించడం, అనాథా శ్రమాలు , వృద్ధుల సంరక్షణ గృహాలకు మద్దతు ఇవ్వడం జరిగిం దన్నారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో కూడా రెడ్ క్రాస్ మిషన్‌ను కొనసాగిస్తున్న జిల్లా చైర్‌పర్సన్‌లు , స్వచ్ఛంద సేవకుల అంకితభావ కృషిని గవర్నర్ ప్రశంసించారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మనుగడ కోసం క్రమం తప్పకుండా రక్త మార్పిడిపై ఆధారపడే యువ తలసేమి యా యోధుల ధైర్యం,స్థితిస్థాపకతకు గవర్నర్ నివాళులర్పిం చారు. ఈ జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న వారికి అవగాహన,స్టెమ్ సెల్ దానాన్ని ప్రోత్సహించడం ద్వారా కుటుం బాలకు ఆశను కలిగించిన ధాత్రి అనే సంస్థ పనిని ఆయన ప్రశంసించారు. కరుణకు చిహ్నంగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలసేమియా రోగులకు గవర్నర్ వ్యక్తిగతంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రక్త స్టెమ్ సెల్ దాతల నమోదు డ్రైవ్‌ను అధికారికంగా ప్రారంభించడం, ఈ ప్రాణాలను కాపాడే కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గవర్నర్ పిలుపునకు స్పందించి, 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల రాజ్ భవన్ సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా స్వాబ్ నమూనాలను ఇచ్చి, తమను తాము స్టెమ్ సెల్ దాతలుగా నమోదు చేసుకున్నారు – రాజ్ భవన్ పరివార్ ఈ లక్ష్యానికి సమిష్టి నిబద్ధతను ప్రదర్శిస్తు న్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలు, విపత్తు ఉపశమనం , సమాజ అభివృద్ధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి నిరంతర ఆర్థిక సహాయం అందించినందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబి లిటీ భాగస్వాములను గవర్నర్ సత్కరించారు. సామాజిక అవసరాలుల ,పరివర్తనాత్మక మానవతా చర్యల మధ్య వారి సహకారం ఒక ముఖ్యమైన లింక్ అని ఆయన గుర్తించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ , ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ , కోశాధికారి ఎం. దాన కిషోర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖల చైర్మన్లు, రెడ్ క్రాస్ అధికారులు, రాజ్ భవన్ అధికారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో రాణించేందుకు ప్రజా సంబంధాలను మెరుగుపరుచుకోవాలి

## అసిస్టెంట్ ఎస్పీలతో డిజిపి డాక్టర్ జితేందర్

**హైదరాబాద్ : :** విధి నిర్వహణలో రాణించేందుకు ప్రజా సంబంధాలను మెరుగు పరుచుకోవాలని తద్వారా నేరాలకు సంబంధించిన సమాచారం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. గురువారం . రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అసిస్టెంట్ ఎస్పీలు, శిక్షణలో ఉన్న అసిస్టెంట్ ఎస్పీల పనితీరును డిజిపి సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఏఎస్పీలుగా వారు విధులు నిర్వహి స్తున్న ప్రాంతాల పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల పరిస్థితులపై తనకు ఉన్న సంబంధాలను, అనుభవాన్ని ఏ ఎస్ పిల తో పంచుకున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ చట్ట పరిధిలో వివిధ శాఖల అధికారులతోనూ, ఉన్నతాధికారులతోనూ, సత్సంబంధాలను కలిగి ఉండాలని తద్వారా ఉత్తమ పోలీసు అధికారులుగా గుర్తింపు పొందవచ్చునీ తన అనుభవలను డిజిపి డాక్టర్ జితేందర్ వివరించారు. ఎఎస్పీలుగా విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ ప్రాంతాల్లో ఉన్న ఆచారాలు, కట్టుబాట్లు గురించి తెలుసుకోవాలని హితవు చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా కొత్త కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ బేసిక్ పోలీసింగు ను



మరవరాదన్నారు. ఇకపై ప్రతినెల ఎఎస్పీలతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానని డీజీపి తెలిపారు. హత్యలు, ఆర్థిక నేరాలు జరుగుతున్న చోట జాగ్రత్త వహించాలన్నారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసినట్లయితే నేరస్తులను సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్



ఎం భగవత్, ఐ జి పి లు చంద్రశేఖర్ రెడ్డి, వి సత్యనారాయణ, శాంతిభద్రతల ఏఐజి రమణ కుమార్ తదితరులు తమ అనుభవాలను తెలియజేశారు. అసిస్టెంట్ ఎస్పీలు బి చైతన్య , ఆర్ రాహుల్ రెడ్డి, కాజల్ , అవినాష్ కుమార్ , శివ ఉపాధ్యాయ, చేతం నితిన్ , శుభం , పి మౌనిక ,శేషాద్రిని రెడ్డి, వసుంధర యాదవ్, మానం బట్, రిత్విక్ సాయి, సాయికిరణ్ లు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మైనర్ బాలుడు అదృశ్యం

**మియాపూర్, మే 08, :** ఓ మైనర్ బాలుడు అదృశ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార ఓల్డ్ హఫీజ్ పేట సాయినగర్కు చెందిన యండి.అశ్రఫ్ కుమారుడు యండి.అసద్ ఆహ్మద్ (11) బుధవారం మదినగూడ మదర్స్ నుంచి వెళ్ళిపోయి తిరిగి రాలేదు. కుమారుడి ఆచూకి కోసం చుట్టూ పక్కల ఎక్కడ వెతికిన కనిపించలేదు. దీంతో మియాపూర్ పోలీసులను ఆశ్రయించిన యండి.అశ్రఫ్ ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నారా.. పొరపాటున కూడా ఈ పండ్లు తినొద్దు..



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతు న్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది. ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది. పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుం ది. మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి. పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఏ పండ్లు తినాలంటే డైటింగ్ చేస్తున్న ప్పుడు అన్ని రకాల పండ్లను మానేయాల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా.. ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు..



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయ లలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియం త్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీ కరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి. దీన్ని ఎలా తినాలి?ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు.

## ముక్కులో నుండి రక్తం వస్తుందా..? దీనికి కారణమేంటో తెలుసా..?

వేసవికాలం రాగానే ఉష్ణోగ్రతలు తీవ్రమవుతాయి. వేడి అధికంగా ఉన్న రోజుల్లో శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది. నీరు తగ్గిపోతే ముక్కులో ఉండే లోపలి భాగాలు పొడిబారి బలహీనంగా మారుతాయి. అలాంటి పరిస్థితుల్లో ముక్కులో చిల్లు పడి రక్తం కారడం మొదలవుతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చు. శరీరానికి అవసరమైన తేమ అందాలంటే ప్రతిరోజూ ఎక్కువగా నీరు తాగాలి. వేడి ఎక్కువగా ఉన్న రోజులలో కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగడం మంచిది. అదనంగా కొబ్బరినీరు, నిమ్మకాయ రసం వంటివి కూడా తాగితే ఒంట్లో నీరు సరిగ్గా ఉంటుంది. నీటి ద్వారా లోపలికి తేమ చొచ్చుకుపోతే ముక్కు పొడిబారే ప్రమాదం తగ్గుతుంది. వేసవిలో పొడి గాలి ప్రభావం వల్ల ముక్కు లోపలి చర్మం ఎండిపోతుంది. దీన్ని నివారించేందుకు వాసెలిన్ లేదా ముక్కుకు సంబంధించిన మృదువైన మాయిశ్చరైజర్‌ను రోజుకు రెండు మూడు సార్లు వాడాలి. ఇది లోపలి పొరలకు తేమ అందించి చిల్లు పడి రక్తం కారే అవకాశం తగ్గిస్తుంది. బయట సూర్యుడు మండిపోతున్న సమయంలో నేరుగా వెలుతురు తాకకుండా చూసుకోవాలి. తలపై స్కార్ఫ్ లేదా బట్టతో ముఖం కవర్ చేసుకుంటే వేడి తక్కువగా తగులుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంట్లో గాలిలో నీటి శాతం తగ్గిపోతే ముక్కు ఎండిపోయి ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు హ్యూమిడిఫైయర్ లేదా తక్కువ టెంపరేచర్‌లో పనిచేసే ఏసీ వాడితే గాలిలో తేమ పెరుగుతుంది. ఇది ముక్కులో తడిని ఉంచుతుంది. ముక్కు దిబ్బడగా ఉంటే గట్టిగా ఊపిరి పీల్చినా లేదా గట్టిగా తుమ్మినా లోపల రక్తనాళాలు పగిలిపోవచ్చు. అలాంటప్పుడు మెల్లగా శుభ్రం చేయాలి. సలైన్ స్ప్రే వాడితే ముక్కు శుభ్రంగా అవ్వడమే కాకుండా తడిగా కూడా ఉంటుంది. పొడిబారిన ముక్కులో కొందరికి దురదగా అనిపిస్తుంది. అప్పుడు గోకితే లోపల నాజూకైన నాళాలు దెబ్బతిని రక్తం కారుతుంది.

## యూడీఎఫ్‌లను సవరించిన ముంబై ఎయిర్‌పోర్ట్



**ముంబై** విమానాశ్రయం నుంచి బయలుదేరే అంతర్జాతీయ విమానాలలో ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులకు వేర్వేరు యూజర్ డెవలప్‌మెంట్ ఫీజుల ను ఎయిర్‌పోర్ట్స్ ఎకానమిక్ రెగ్యులేటరీ అథారిటీ సవరించింది. ముంబై నుంచి బయలుదేరే దేశీయ ప్రయాణికులకు చార్జీలను రూ.175 గా నిర్ణయించింది. సవరించిన టారిఫ్‌లను 2025 మే 16 నుంచి 2029 మార్చి 31 వరకు అమలు చేయనుంది.అంతర్జాతీయ ప్రయాణికు లకు సంబంధించి.. ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులకు వేర్వేరు లను ప్రవేశపెట్టింది. ఎకానమీ క్లాస్‌లో అంతర్జాతీయ ప్రయాణికుడికిలను రూ. 615 గా, బిజినెస్ క్లాస్‌లో అంతర్జాతీయ ప్రయాణికుడికి రూ.695గా నిర్ణయించింది. విమానయాన సంస్థల ల్యాండింగ్, పార్కింగ్ చార్జీలను కూడా క్రమబద్ధీకరించారు. పోటీగా ఉన్న ఇతర విమానాశ్రయాల చార్జీలను పరిగణనలోకి తీసుకుని ఈ రేట్లను నిర్ణయించారు.ప్రకారం.. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో మొత్తం ప్రయాణికుల విమాన ట్రాఫిక్‌లో 75 శాతం ఉన్న దేశీయ విమాన ప్రయాణికులకు నామమాత్రంగా రూ.175గా నిర్ణయించారు. విమానాశ్రయాన్ని అదానీ గ్రూప్ నేతృత్వంలోని ముంబై ఇంటర్నేషనల్‌ఎయిర్‌పోర్ట్‌లిమిటెడ్ నిర్వహిస్తున్నది.

## కాచిగూడలో బంగారం షాపులో చోరీ.. ముగ్గురు అరెస్ట్



**గోల్నాక, మే 8 :** అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బంగారం దుకాణంలో చోరీకి పాల్పడిన ముగ్గురుని పోలీసులు అరెస్టు చేశారు. డీఐ హాఫీజ్ ఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్ (40), షేక్ అహ్మద్ ఉద్దీన్(45), నసీమా బేగం(40), కయాం సుల్తానా(70) కలిసి ఈ నెల 5న అంబర్‌పేట తిరుమలనగర్‌లోని భవన్ లాల్ బంగారం షాపునకు వెళ్లారు. అధిక బరువు గల బంగారు గాజులు చూపించాలని కోరారు. ఒక ట్రేలో బంగారు గాజులు చూపిస్తుండగా షాపు యజమాని దృష్టి మళ్లించి రూ. 2 లక్షల విలువగల బంగారు గాజులు దొంగతనం చేసి దానికి బదులుగా రోల్డ్ గోల్డ్ బంగారు గాజులను అక్కడ ఉంచి ఉడాయించారు. ఇది గమనించిన యజమాని అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల పుటేజీలను పోలీసులు పరిశీలించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందుతుల్లో ముగ్గురిని గురువారం అరెస్ట్ చేసి, చోరికి గురైన బంగారు గాజులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

## ఇంటి పైకప్పు పెచ్చు కూలి ఆరుగురికి గాయాలు



**బీబీనగర్, మే 08 :** ఉన్నట్టుండి ఒక్కసారిగా ఇంటి పైకప్పు పెచ్చు ఊడి కిందపడడంతో ఆరుగురు గాయపడ్డారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామ పంచాయతీలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పరె బొందమ్మ అనే మహిళ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. తన భర్త, కూతురు, ముగ్గురు మనుమరాళ్లతో కలిసి మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నిద్రించింది.ఆ సమయంలో ఇంటి పైకప్పు కూలి ఒక్కసారిగా వారిపై పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం వీరిని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఇళ్లు నాని ఉండడం వల్ల పైకప్పు కూలిందని తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి కోరారు

## ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సైన్యానికి సెల్యూట్ : ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



**పరిగి :** దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా మద్దతు పలుకుతామని పరిగి ఎమ్మెల్యే టి.రాంమో హన్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించిన భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం పరిగిలోని కొడంగల్ క్రాస్‌రోడ్డులో నిర్వహిం చిన ప్రదర్శనలో ఎమ్మెల్యే మాట్లాడారు.భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడు లు చేసి విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసినందుకు సైన్యానికి సెల్యూట్ చెప్పారు. భారత దేశ పౌరులను, ఎల్లవేళలా దేశాన్ని కాపాడుతున్న సైన్యం సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. దేశ భద్రత విషయంలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు లాల్‌క్రిష్ణ, పసాద్, పాలాది శ్రీనివాస్, చిన్న నర్సింలు, విజయకుమార్‌రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం నిషేధం.. తక్షణం అమల్లోకి రావాలని ఆదేశాలు జారీ



**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం ప్రభుత్వం నిషేధం విధించింది. దాయాది దేశం పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఓటీటీ వేదికల కంటెంట్‌ను నిలిపివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారత్‌లో పాక్ వెబ్ సిరీస్‌లు ఆగిపోనున్నాయి. సినిమాలు, పాటలు పాడ్ కాస్ట్ సహా మీడియా కంటెంట్ సేవలన్నీ రద్దు చేయాలన్నారు. వీటన్నింటిని అన్ని రకాల మీడియా కంటెంట్ ప్లాట్ ఫాం నుంచి తొలగించాలని భారత్‌కు చెందిన ఓటీటీ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్తాన్ మూలాలున్న ఓటీటీ కంటెంట్, ఓటీటీ వేదికలు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలు, మధ్యవర్తిత్వం ద్వారా అయ్యే ఏ ప్రసారమైనా ఇక పూర్తిగా నిలిపివేస్తున్నాం. పాకిస్తాన్ వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్ కాస్ట్‌లు సహా మీడియా కంటెంట్ ఏదీ ఇక భారత్‌లో అందుబాటులో ఉండదు. సబ్‌స్క్రిప్షన్, సహా ఇతర మార్గాల ద్వారా కంటెంట్ పొందుతున్న వారికీ ఇందులో ఏ మినహాయింపు లేదు. ఓటీటీ వేదికలు పాకిస్తాన్ కంటెంట్‌ను భారత్‌లో స్ట్రీమింగ్ చేయడానికి వీల్లేదు అని సమాచార,ప్రసారమంత్రిత్వ శాఖ ఆదేశించింది.

# భారత్ దెబ్బ.. జైషే చీఫ్ సోదరుడు, ఐసీ-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి

**పహల్గాం** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే అజార్ కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు.భారత్ దాడుల్లో బహవల్‌పూంలోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో



తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు.రవూఫ్ అస్గర్ పలు ఉగ్రదాడుల్లో కీలక నిందితుడు. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్ 814 సూత్రధారి. అతడి మాస్టర్‌మైండ్స్‌తో ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. అనంతరం భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. ఇక్కడి జైళ్లలో ఉన్న ఉగ్రనాయకులు మసూద్ అజహార్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను విడిపించుకొని తీసుకెళ్లారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో కూడా ఇతడి పాత్ర ఉంది. అంతేకాదు భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడుల వెనుక ఇతడి హస్తం ఉంది. 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది.

# పాక్‌కు గట్టి షాక్.. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసిన భారత్


**పహల్గాం** పొరుగుదేశం పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి షాకిచ్చింది. పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై భారత సైన్యం విరుచుకుపడింది. ప్రతీకార దాడులకు ప్రయత్నించిన దాయాది దేశానికి కోలుకోలేని దెబ్బ కొట్టింది.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' (%ూజూవతీఱశీఅ ూఱఅ‌ంశీశీతీ%)ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై పాకిస్థాన్ దాడులు చేసేందుకు ప్రత్నించింది. బుధవారం రాత్రి, ఇవాళ తెల్లవారుజామున భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు పాక్ ప్రయత్నించినట్లు రక్షణ శాఖ తెలిపింది. అయితే, ఆ దాడులను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.జమ్ము కశ్మీర్, పంజాబ్, గుజరాత్, శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూథియానా, చండీగఢ్ సహా ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని



భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ దాడులకు ప్రయత్నించినట్లు తెలిపింది. వీటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు పేర్కొంది. పాక్ మిస్సైళ్లను గగనతంలోనే పేల్చేసినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిపింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని ధ్వంసం చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. హార్పీ డ్రోన్స్ ను ఉపయోగించి పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను నిర్వీర్యం చేసినట్లు ప్రకటించింది. మరోసారి కవ్వింపులకు పాల్పడితే ప్రతిదాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించింది.మరోవైపు ఎల్‌వోసీ వద్ద పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. కుప్వారా, బారాముల్లా, యురి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ కాల్పులకు పాల్పడుతోంది. మోర్టార్లు, భారీ శతఘ్నులతో దాడులకు తెగబడుతోంది. పాకిస్తాన్ దాడుల నేపథ్యంలో భారత్ ప్రతిదాడులుచేయకతప్పనిపరిస్థితి ఏర్పడింది.

## ఆపరేషన్ సిందూర్‌తో నేలమట్టమైన ఉగ్రస్థావరాలు.. ఉపగ్రహ చిత్రాలు

**జమ్ము కశ్మీర్‌లోని** పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడి 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై భారత్ ప్రతీకారం తీర్చుకున్నది. ఆ ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' (%ూజూవతీఱశీఅ ూఱఅ‌ంశీశీతీ%) పేరుతో ప్రతిదాడికి దిగి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)తోపాటు పాకిస్థాన్‌లోని మూడు ప్రధాన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్, లష్కరే తాయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. వాటిలోని అనేక మంది ముష్కరులను తుదముట్టించింది. వీటికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు తాజాగా బయటికొచ్చాయి.భారత్ దాడుల్లో బహవల్‌పూర్‌లోని



జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం మురీద్కేలోని లష్కరే తయ్యిబా ఉగ్ర క్యాంప్‌లు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు నలుగురు సహాయకులు, సన్నిహితులు కూడా మరణించినట్లు తెలిసింది. మొత్తంగా భారత్ జరిపిన ఈ దాడిలో 80 మంది వరకూ ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్'కు ప్రతిచర్యగా పాకిస్థాన్ దాడులు చేసే అవకాశం ఉండటంతో భారత్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ముఖ్యంగా పంజాబ్‌లో హై అలర్ట్ ప్రకటించింది. అన్ని ప్రజా కార్యక్రమాలను రద్దు చేశారు. విమానాశ్రయాలను మూసివేసింది.

# చేతకాని తనంతో రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్న ప్రభుత్వం : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వర్ధన్నపేట, మే 8 :** రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టుబడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు.దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్ధవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహా మంత్రులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంతోనే



సరిపుచ్చుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. అలాగే ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బీఆర్ఎస్ చేపట్టిన ర్యాలీలో మాజీ మంత్రి దయాకర్‌రావు జాతీయ జెండా పట్టుకొని పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించేందుకు భారతసైన్యానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ రాజకీయాలను పక్కన బెట్టాలని కోరారు.

## పర్పుల్ రంగు బెండకాయలను తింటున్నారా..

బెండకాయలు మనం తరచూ తినే కూరగాయల్లో ఒకటి. వీటితో కూర, పులుసు, వేపుడు చేస్తుంటారు. చారులోనూ బెండకాయలను వేసి తింటారు. బెండకాయలు ఎంతో రుచిగా ఉంటాయి. వీటితో అనేక రకాల వంటకాలను చేయవచ్చు. అయితే బెండకాయల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో పర్పుల్ కలర్ బెండకాయలు కూడా ఒకటి. ఆకుపచ్చని బెండకాయల తరువాత మనకు ఇవే అధికంగా లభిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ కాయలు ఆ రంగులో ఉంటాయి. ఆంథో సయనిన్స్ అనేవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.ఆర్థరైటిస్ నొప్పులకు..చెబుతున్న ప్రకారం ఈ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే క్యాన్సర్ కణాలు పెరగనీయకుండా అడ్డుకోవచ్చు. పర్పుల్ బెండకాయల్లో మ్యుసిలేజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జిగురు లాంటి పదార్థం. ఇది మన శరీరంలో చేరితే కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. దీంతో కొలెస్ట్రాల్ తొలగించబడుతుంది. జీర్ణ వ్యవస్థ ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ బెండకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పర్పుల్ రంగు బెండకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే పలు రకాల సమ్మేళనాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. ఈ కాయల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గేందుకు కూడా సహాయం చేస్తుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రక్షణ చట్టాలపై మహిళా ఉద్యోగులకు అవగాహన



**చుంచుపల్లి, మే 08 :** కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మహిళా రక్షణ చట్టాలపై చుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల జీవీ మాల్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి గురువారం షీ టీమ్ అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం షీ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. ఎలాంటి సమయాల్లోనైనా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలను ర్యాగింగ్ చేయడం, అనుసరించడం, కామెంట్ చేయడం, రాంగ్ కాల్స్, మేసేజ్‌లు చేయడం, సోషల్ మీడియాలో సైతం అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మహిళలు ఏ విధంగానైనా ఇబ్బందులకు గురైతే షీ టీమ్‌ని నిర్భయంగా సంప్రదించవచ్చు అన్నారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. మహిళలు ఫిర్యాదు ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నంబర్ 8712682131కి కాల్ చేసి తెలుపొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ మాల్ సూపర్ వైజర్ రమేశ్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు, హోంగార్డ్ రాజు పాల్గొన్నారు.

# భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలు.. అవసరమైతే జోక్యం చేసుకునేందుకు సిద్ధమన్న ట్రంప్

**న్యూఢిల్లీ,మే8:** పీవోకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు మద్దతు ప్రకటించారు. అవసరమైతే జోక్యం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఇరుదేశాలు ఉద్రిక్తతలు తగ్గిస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్-పాక్‌ల దాడులు దాడులు భయంకరంగా ఉన్నాయన్నారు. తనకు రెండుదేశాలతో మంచి సంబంధాలున్నాయని.. తనకు వారి గురించి బాగా తెలుసునన్నారు. ఇద్దరు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకొని దాడులను ఆపాలని తాను కోరుకుంటున్నారన్నారు. తక్షణం దాడులను ఆపుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. రెండుదేశాలు పరస్పరం దెబ్బతీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఏదైనా సహాయం చేయగలిగితే అందుబాటులో ఉంటానన్నారు. ఇంతకు ముందు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ స్పందిస్తూ 'ఇది త్వరగా ముగియాలని



ఆశిస్తున్నాను. ఇది మంచిది కాదు.. మేం ఒవల్ ఆఫీస్‌లోకి అడుగుపెడుతున్నపుడే ఈ విషయం తెలిసింది. కొంతమంది ఇలాంటి దాడి జరిగే అవకాశం ఉందని ఊహించారు. వీరు శతాబ్దాలుగా ఒకరిపై ఒకరు పోరాడుతూనే ఉన్నారు. ఇప్పుడు అయినా ఇది ముగిసిపోవాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఉగ్రమూకలకు చెందిన తొమ్మిది కీలక ప్రదేశాలపై భారత త్రివిధ దళాలు సంయుక్తంగా విరుచుకుపడ్డాయి. దాదాపు 25 నిమిషాల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో లష్కరే తోయిబా , జైషే మొహమ్మద్ , హిజ్బుల్ ముజాహిదీన్ తదితర గ్రూపులకు చెందిన స్థావరాలపై మిస్సైల్స్‌తో దాడి చేసింది. దాడుల తర్వాత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచంలోని కీలక మిత్రదేశాలతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి గల కారణాలను వివరించారు. అమెరికా ఎన్ఎస్ఏ మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియాకు చెందిన ముసైద్ అల్ ఐబాన్, యూఏఈకి చెందిన షేక్ తహ్నూన్ బిన్ జాయెద్, అలీ అల్ షంసి, రష్యాకి చెందిన సెర్గీ షోయిగు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, ఫ్రాన్స్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ బోన్, జపాన్‌కు చెందిన మసటకా ఒకానోతో మాట్లాడారు. అలాగే, విదేశాంగ మంత్రి జైశంకర్ సైతం జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్ విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపారు.

## మా సహనాన్ని పరీక్షించవద్దు
## పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్



**న్యూఢిల్లీ:** తమ సహనాన్ని పరీక్షించ వద్దని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (%=ఖుఙఅఖ్త్ర ాఱఅస్త్రష్ట్ర%) అన్నారు. దానిని అలుసుగా తీసుకుంటే తీవ్ర ప్రతిస్పందనకు సిద్ధంగా ఉండాలని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన 'ఆపరేషన్ సిందూర్'కు ప్రతిస్పందనగా భారత్‌లోని 15 సైనిక టార్గెట్లను ఆ దేశం లక్ష్యంగా చేసుకున్నది. అయితే భారత్ ధీటుగా బదులిచ్చింది. పాక్ దాడులను తిప్పికొట్టింది. అలాగే లాహోర్‌లోని రాడార్, రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. కాగా, ఈ పరిణామాలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం స్పందించారు. భారత్ సహనాన్ని పరీక్షించవద్దని పాకిస్థాన్‌కు హెచ్చరించారు. 'మేం ఎప్పుడూ బాధ్యతాయుతమైన దేశంగా చాలా సంయమనంతో వ్యవహరించాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని మేం నమ్ముతాం. కానీ దీని అర్థం ఎవరైనా మా సహనాన్ని దుర్వినియోగం చేయవచ్చని కాదు. ఎవరైనా దానిని అనవసరంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తే, వారు నిన్నటి (ఆపరేషన్ సిందూర్) మాదిరిగా 'నాణ్యమైన ప్రతిస్పందన' ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి' అని పాక్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు మన సాయుధ దళాలు ప్రదర్శించిన ధైర్యానికి వారిని అభినందిస్తున్నట్లు రాజ్‌నాథ్ సింగ్ మరోసారి అన్నారు. పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలను సైనిక దళాలు నాశనం చేసిన విధానం మనందరికీ గర్వకారణమని ప్రశంసించారు.


## అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**నేరేడ్‌మెట్, మే 8 :** ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి పనులను చేపడుతున్నదని, వీటి అమలు విషయంలో ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ లేదని గుర్తించి అధికారులు ముందుకు సాగాలన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో అభివృద్ధి పనులపై స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లోని ఆర్సీసీ బాక్స్ కల్వర్టు , ఫుట్‌బాల్ గ్రౌండ్ రోడ్డు క్రాసింగ్ నుండి బీహెచ్ఈఎల్ కాలనీ ఎగ్జిస్టింగ్ బాక్స్ డ్రైన్ లయోలా కాలేజీ రోడ్డు వరకు బాక్స్ డ్రైన్ జాయింట్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి వెంటనే పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. వివిధ కాలువల నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్, జలమండలి విభాగాలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శ్రీకాంత్, డీఈ రఘు, ఏఈ రవళి, జలమండలి జనర్ మేనేజర్ సునీల్, క్రిష్ణమాచారి, రమేష్, డీఈ సుబ్బారెడ్డి, ఏడీఈ రామాచారి, 33 కేవి డిఈ సపునీల్, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు డోలి



రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మన్, శోభన్, పరమేష్, శ్రీనివాస్, అరుణ్, సురేష్, శరణ్ గిరి, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ ఉచిత శిక్షణను
## సద్వినియోగం చేసుకోండి : జాన్సన్ డేవిడ్



**చుంచుపల్లి, మే 08 :** సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బాస్కెట్ బాల్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోచ్‌లు జాన్సన్ డేవిడ్, జబ్బర్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ.. సింగరేణి, పరిసర ప్రాంతాలకు చెందిన 18 ఏండ్లలోపు బాలబాలికలు సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనాల్సిందిగా సూచించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 6.00 నుండి 8 గంటల వరకు, అలాగే సాయంత్రం 5.30 నుండి 7.0 0 గంటల వరకు శిక్షణ నిర్వహించ బడు తుం దని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటుశరీరందృఢంగాతయారవుతుందన్నారు.

## అందాల పోటీలను కాదు..పేదల బాధలను
## పట్టించుకోండి : సీఎంకు సీపీఐ నారాయణ సూచన



**పెద్దఅంబర్‌పేట :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందాల పోటీలో బిజీగా ఉన్నాడని సీపీఐ( %జూ×% ) జాతీయ కార్యదర్శి నారాయణ ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు సమీపంలోని రావినారాయణరెడ్డి కాలనీలో గతనెల కాలిపోయిన గుడిసెలను ఎమ్మెల్సీ సత్యం , సీపీఐ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం విజయవాడకు చెందిన పాపులర్ షూ మార్ట్, పలువురి సహకారంతో బాధితులకు బ్లాంకెట్‌లు, టవళ్లు, బకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సీఎం అందాల పోటీల్లో బిజీగా ఉన్నాడు. బాగా డబ్బులు ఉండి, సగం డ్రెస్సులు వేసుకుని అందాల పోటీలకు వస్తుంటారు. మనం డబ్బులు లేకపోయినా నిండుగా బట్టలు వేసుకుంటాం. అందాల పోటీల నుంచి ఇటు చూసి పేదోళ్ల అనుభవిస్తున్న బాధలు కూడా చూడండని సీఎంకు సూచించారు. అందాల పోటీలకు కోట్లు ఖర్చు చేస్తున్నారు. వీటిలో 10శాతం ఖర్చుపెడితే గుడిసెలు వచ్చేస్తాయని పేర్కొన్నారు. అందాల పోటీల్లో పాల్గొనేటోళ్లు అందాలు చూపించి వెళ్లిపోతరు. వాళ్లకు ఓట్లు ఉండవు. కానీ, ఇక్కడి పేదోళ్లకు ఓట్లు ఉంటయి. ఓటేసేటోళ్లను చూడయ్య అంటూ హితవు పలికారు. అయినోనికి ఆకుల్లో, కానోనికి కంచాల్లో పెడతామంటారు. అలా పెట్టడం సరికాదని సూచించారు. అందాల పోటీలు ప్రారంభమయ్యేలోపు గుడిసెలతోపాటు సర్వం కోల్పోయిన నిరుపేదలకు దుస్తులు, ఇతర వస్తువులు సాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టనష్టాలకు ఓర్చి గుడిసెల్లోనే జీవిస్తున్న నిరుపేదలకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. రావినారాయణరెడ్డి కాలనీలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్సీ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలిపోయిన గుడిసెల్లో ఎంతోమంది పేద విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా బూడిదయ్యాయని, వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆందోజ్ రవీంద్రాచారి, పాలమాకుల జంగయ్య, ముత్యాల యాదిరెడ్డి, పానుగంటి పర్వతాలు, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నర్సింహ,యాదగిరి,నవనీత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఈ
## నెల 9న తెలంగాణ జాగృతి భారీ ర్యాలీ



**హైదరాబాద్ :** ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఈ నెల 9వ తేదీన భారీ ర్యాలీ చేపట్టనున్నట్టు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న ఈ ర్యాలీకి తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్‌ను ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని తెలంగాణ జాగృతి సంస్థ విజ్ఞప్తి చేసింది. అందులో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలి రావాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది.

## ఎనిమిదేళ్ల బాలుడ్ని కిడ్నాప్ చేసి హత్య
## మృతదేహాన్ని చెరువులో పడేసిన పొరుగు వ్యక్తి

**బెంగళూరు:** పొరుగింటి వారితో కక్ష పెంచుకున్న ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. ఎనిమిదేళ్ల బాలుడ్ని కిడ్నాప్ చేసి హత్య చేశాడు. మృతదేహాన్ని చెరువులో పడేశాడు. బాలుడి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చివరకు నిందితుడ్ని గుర్తించి అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. పరప్పన అగ్రహార ప్రాంతానికి చెందిన 8 ఏళ్ల బాలుడు బుధవారం ఉదయం అదృశ్యమయ్యాడు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, అదే రోజున రాయసంద్ర సరస్సులో సంచిలో ఉంచి పడేసిన బాలుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని అదృశ్యమైన




బాలుడు రామానంద్‌గా గుర్తించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. మరోవైపు సాంకేతిక ఆధారాలతో పొరుగున నివసించే 36 ఏళ్ల చందేశ్వర్ మాటూర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా బాలుడి కుటుంబంతో వివాదం కారణంగా ఏర్పడిన ద్వేషం వల్ల కిడ్నాప్ చేసి హత్య చేసినట్లు చెప్పాడు. అనంతరం బాలుడి మృతదేహాన్ని సంచిలో కుక్కి రాయసంద్ర సరస్సులో పడేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో చందేశ్వర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, నిందితుడు, ఫిర్యాదుదారుడి కుటుంబాలు బీహార్‌కు చెందిన వారని పోలీస్ అధికారులు తెలిపారు. పురుషులు సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తుండగా, మహిళలు సమీపంలోని అపార్ట్‌మెంట్లలో వంటవారిగా పనిచేస్తున్నారని చెప్పారు. బాలుడి హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాష్ట్రంలో రైతుల బాధలు వినే నాథుడే లేడు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**ఆసిఫాబాద్ :** అకాల వడగండ్ల వాన వల్ల వరి పండించే రైతులు భారీగా నష్టపోయారని తెలిసి సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని పలు గ్రామాల్లో రైతులను కసినట్లు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. రైతులను కలిసి మాట్లాడుతుంటే వారి బాధ వర్ణనాతీతం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల బాధలు వినే నాథుడే లేడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే నన్ను కోసినా రూపాయి లేదని తెలివిగా చేతులెత్తేసిండు. బీజేపీ పార్టీ రైతులకు అందనంత దూరంలో దాక్కుంది. ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా కనీసం ఎమ్మెల్యే రైతులను పలకరించే పరిస్థితి లేదు. రైతులంతా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బాగుండేదని బాధపడుతున్నారు. తిరిగి తెలంగాణను కాపాడుకుంటమని శపథం చేస్తున్నారు. తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## చక్కెర తినడం మానేస్తే మన శరీరంలో జరిగే అద్భుతమైన మార్పులు ఇవే..!

తీసుకోకుండా ఉంటే అనేక లాభాలు పొందవచ్చని వారు అంటున్నారు. కనీసం నెల రోజుల పాటు కఠినంగా చక్కెర లేని డైట్‌ను పాటించాలని, అప్పుడు చక్కెర అంటేనే వద్దు అనే భావనకు వస్తారని అంటున్నారు. అయితే చక్కెర తినే అలవాటును మానుకోవడం అంత సులభం ఏమీ కాదని వారు చెబుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తాయి..చక్కెర తినడాన్ని మానుకుంటే మన శరీరంలో అనేక మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా ప్రారంభంలో తీపి పదార్థాలు అంటే యావ ఎక్కువగా ఉంటుంది. వాటిని తినలేకపోతున్నామనే భావన కలుగుతుంది. ఈ దశలో టెంప్ట్ అయ్యారంటే మళ్లీ కథ మొదటికి వస్తుంది. కనుక చక్కెరను ఈ దశలో ఎంత వీలైతే అంత వరకు నియంత్రించాల్సిందే. అప్పుడే పాజిటివ్ ఫలితాలు వస్తాయి. తరువాత కొందరికి తలనొప్పి కూడా వస్తుంది. తీపి తినలేకపోతున్నామనే ఆందోళన కారణంగా వచ్చే ఒత్తిడి అది. అందుకనే తలనొప్పి వస్తుంది. కనుక ఇలా జరిగినా కూడా విచారించకూడదు. అలాగే చక్కెర తీసుకోవడం మానేసిన వారిలో అలసట, శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. ఇది కూడా మామూలు విషయమే అని వైద్య నిపుణులు అంటున్నారు

# హాట్సాఫ్ సింధూర్.. పహల్గాం మృతులకు నివాళులర్పించిన ఈజీఎస్ కూలీలు

**ఎల్లారెడ్డి రూరల్ :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ కు మద్దతు పలుకుతూ హాట్సాఫ్ సింధూర్ అంటూ ఉపాధి హామీ కూలీలు తమ హర్షాన్ని ప్రకటించారు. ఎల్లారెడ్డి మండలం భిక్కనూరు గ్రామంలో పనికి వచ్చిన ఉపాధి హామీ కూలీలు పహల్గాం దాడిలో మరణించిన భారతీయుల మృతికి గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు.దీనికి ప్రతీకార చర్యగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల వారు హర్షం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ కోట్లాది భారతీయులను ఆనందంలో ముంచివే



సిందన్నారు. భారత్ జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీకాంత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# లారీ, ఎస్‌యూవీ వాహనం ఢీ.. ఆరుగురు విద్యార్థులు, డ్రైవర్ మృతి

**చండీగఢ్:** స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఎస్‌యూవీ వాహనం, లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తోపాటు ఆరుగురు స్కూల్ విద్యార్థులు మరణించారు. మరో ముగ్గురు స్కూల్ పిల్లలు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి సీరియస్‌గా ఉన్నదని పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సాయంత్రం స్కూల్ ముగిసిన తర్వాత 9 మంది విద్యార్థులు ఎస్‌యూవీ వాహనంలో తమ ఇళ్లకు తిరిగి వెళ్తున్నారు.కాగా, సమానా-పాటియాలా రహదారిపై ఎస్‌యూవీ వాహనం, లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనం పూర్తిగా ధ్వంసమైంది. డ్రైవర్‌తో సహా ఆరుగురు స్కూల్ పిల్లలు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన స్కూల్ పిల్లలను ఆసు



పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఒక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. మరణిం చిన స్కూల్ పిల్లల వయస్సు 12 నుంచి 13 ఏళ్లు ఉంటాయని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సిందూరును అభినందిస్తూ ఏపీ కేబినెట్ తీర్మానం

**అమరావతి :** పాక్ ప్రేరేపిత ఉగ్ర శిబిరాలపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూరు ను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఏపీ కేబినెట్ ( అభినందిస్తూ తీర్మానం చేసింది. గురువారం ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ కీలక అంశాలపై చర్చించి తీర్మానం చేసింది.మంగళవారం రాత్రి భారత ఆర్మీ పాకిస్తాన్‌లోని 9 ఉగ్రశిబిరాలపై చేసిన దాడులు విజయవంతంకావడం పట్ల త్రివిధ దళాలకు అభినందనలు తెలిపింది . తీర్మాన ప్రతిని కేంద్రానికి పంపించనున్నామని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీయే సమావేశంలో నిర్ణయాలకు,రాజధాని పరిధిలో



వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదతర సంక్షేమ కార్యక్రమాలపై సుధీర్ఘంగా కేబినెట్‌లో సమావేశం జరిగింది. తీరప్రాంత భద్రత, రక్షణరంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

# షుగర్ ఉన్నవారికి వరం ఈ మొక్క.. ఇంకా ఏమేం ఉపయోగాలు ఉన్నాయంటే..?



ప్రస్తుత తరుణంలో ఏటా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా పెరుగుతోంది. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవన విధానమే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు ప్రధాన కారణంగా చెబుతుంటారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన వారు డాక్టర్లు ఇచ్చే మందులతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయడంతోపాటు వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. ఇలా చేస్తే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అయితే షుగర్ ఉన్నవారు తీపి తినకూడదన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతో చాలా మంది తీపి తినలేకపోతున్నామని బాధపడుతారు. అయితే ఈ మొక్క గురించి తెలిస్తే షుగర్ ఉన్నవారు బాధపడాల్సిన అవసరం లేదు. ఈ మొక్కను తీపికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. ఇంతకీ ఆ మొక్క ఏమిటి.. అది మనకు ఎలా మేలు చేస్తుంది.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.డయాబెటిస్ ఉన్నవారికి..టీవీల్లో, న్యూస్ ఉంటారు. వాటిలో జీరో క్యాలరీలు ఉంటాయని, చక్కెరకు బదులుగా వాడవచ్చని, షుగర్ పేషెంట్లు తీపికి బదులుగా వాటిని వాడుకోవచ్చని, వాటితో షుగర్ లెవల్స్ అసలు పెరగవని చెబుతుంటారు. అయితే ఆయా పదార్థాల తయారీకి స్టీవియా అనే మొక్క ఆకులను ఉపయోగిస్తారు. ఈ మొక్క ఆకుల నుంచి తీసిన పదార్థాన్నే అలా పొడి లేదా ట్యాబ్లెట్లుగా తయారు చేస్తారు. కనుక ఈ మొక్క ఆకులను డయాబెటిస్ ఉన్నవారు ఉపయోగించవచ్చు. దీంతో షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడమే కాకుండా చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఈ ఆకులను ఉపయోగించవచ్చు. పలు అధ్యయనాలు చెబుతున్న ప్రకారం స్టీవియా ఆకులను వాడితే శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. అంటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా శోషించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

# అధికారంలోకి వచ్చాక తప్పక బదులిస్తాం
## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**మునుగోడు, మే 08 :** బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు గుర్తుగా వేసిన శిలాఫలకాలను కాంగ్రెస్ నాయకులు తొలగిస్తున్నారని, ఇది రాజకీయ కక్షసాధింపు తప్ప మరేమీ కాదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చర్యలను ప్రజల గమనిస్తున్నారు, సమయం చూసుకుని తగిన బుద్ధి చెప్తారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక తప్పక బదులిస్తామని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్రారంభించిన క్యాంప్ కార్యాలయ శిలాఫలకాన్ని కూలగొట్టడాన్ని నిరసిస్తూ కార్యకర్తలతో కలిసి గురువారం మునుగోడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ.. క్యాంప్ కార్యాలయాన్ని తాను ఎమ్మెల్యేగా



ఉన్నప్పుడు నిర్మించినట్లు తెలిపారు. ఇప్పుడు ఆ కార్యాలయంపై తన పేరు ఉన్న శిలాఫలకాన్ని తీసేసినట్లు దుయ్యబట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన పాలనలో వేసిన శిలాఫలకాలను కూలుస్తున్నట్లు ఆరోపించారు.మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పేరుతో వెడల్పులో భాగంగా ఒకసారి 60 ఫీట్లు, మరోసారి 100 ఫీట్లు అని ఇండ్ల యజమానులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. మునుగోడును మున్సిపాలిటీ చేస్తున్నాం అన్నారు. మరి ఏమైంది, ఇప్పటి వరకు దాని ప్రస్తావనే లేదన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేని స్థితిలో ఉన్నారంటే ప్రస్తుత కాంగ్రెస్ పాలన ఏ తీరుగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాలు ఎప్పుడు కూడా నిలబడవన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారని, పోలీసులు అధికార పార్టీకి విధేయులుగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ.. జైపూర్ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపులు

**జైపూర్** పాక్‌తో ఉద్రిక్తతల వేళ దేశంలో బాంబు బెదిరింపులు (%దీశీఎఎ ఎప్తతీమ్ఘం%) కలకలం రేపుతున్నాయి. నిన్న ఇండిగో విమానానికి ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా జైపూర్‌లోని క్రికెట్ స్టేడియానికి (%ఝుఙజూబతీ ఝు-ఎఱబఎ%) బాంబు బెదిరింపులు వచ్చాయి.జైపూర్ లోని సవాయ్ మాన్‌సింగ్ క్రికెట్ స్టేడియానికి ఇవాళ ఉదయం 9:13 గంటల సమయంలో బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈ మెయిల్ పంపారు. స్టేడియంలో పేలుడు జరగవచ్చని హెచ్చరించారు. వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి అంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి గుర్తుగా.. మేము మీ స్టేడియాన్ని బాంబులతో పేల్చేస్తాం. వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి' అంటూ పేర్కొన్నారు. బెదిరింపు




మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు దర్యాప్తు చేపట్టారు. కాగా, మే 16న ఇక్కడ పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌కు కొన్ని రోజుల ముందు ఇలాంటి బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది.బుధవారం ఉదయం చండీగఢ్ నుంచి ముంబైకి వస్తున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లు ముంబై ఎయిర్‌పోర్ట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఆ విమానాన్ని పేల్చేస్తామంటూ బెదిరించారు. అయితే, విమానం ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. భద్రతా బలగాలు వెంటనే విమానాన్ని ఖాళీ చేయించి.. తనిఖీలు నిర్వహించారు. అయితే, అందులో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభ్యం కాలేదు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పాక్‌పై ప్రతీకార దాడుల వేళ బెదిరింపులు రావడం కలిగిస్తోంది.

# వయసులారీలు రావు.. సంచులు ఇవ్వరు : తీలేరులో రైతుల నిరసన

**మరికల్ :** మరికల్ మండలంలోని తీలేరుసింగిల్ విండో పరిధిలో రైతులకు సరిపడా గన్నీ బ్యాగులు లేవని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మల్లేష్, రైతు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఇచ్చే చిట్టీలు ఉన్నా లారీలు రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ గురువారం తీలేరు పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు.
డబ్బులు ఇస్తేనే లారీలు వస్తున్నాయని, ఇప్పటికే వర్షం వల్ల ధాన్యం తడిస్తే ఆరబెట్టుకుని లారీల కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. రైతులకు సరిపడ గన్ని బ్యాగులు అందజేసి లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘం చైర్మన్



రాజేందర్ గౌడ్, సీఈవో కృష్ణయ్య వివరణ కోరగా విండో పరిధిలో మూడు లక్షల గన్నీ బ్యాగులు వచ్చాయని , మరో లక్ష గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయని తెలిపారుత్వరలోనే వాటిని తెప్పిస్తామని తెలిపారు. లారీ కాంట్రాక్టర్లు సహకరించకపోవడం పట్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. ట్రాక్టర్ల ద్వారా రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రానికి సహకార సంఘం ధాన్యాన్ని కేటాయించగా మిల్లర్లతో ప్రాధేయపడి ఇక్కడ ధాన్యం విక్రయించుకునేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ ధర్నాలో రైతులు వెంకట్రాంరెడ్డి, నాగరాజు, చంద్రమౌళి, గోపాల్, శివ, రాములు, వెంకట్ రాములు పాల్గొన్నారు

# చొరబాటుకు యత్నం.. పాక్ జాతీయుడిని హతమార్చిన బీఎస్ఎఫ్

**జమ్ము కశ్మీర్** ఆపరేషన్ సిందూర్ వేళ పంజాబ్ రాష్ట్రంలోని పాక్ సరిహద్దుల వద్ద కలకలం రేపింది. పాక్ జాతీయుడు భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించాడు. వెంటనే అప్రమత్తమైన బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ) కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో సదరు వ్యక్తి మరణించాడు.బుధవారం అర్ధరాత్రి సమయంలో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ లో పాకిస్థాన్ జాతీయుడు భారత్‌లోకి చొరబడేందుకు యత్నించాడు. చీకట్లో భారత భూభాగంవైపు దూసుకొచ్చాడు. గమనించి బీఎస్ఎఫ్ బలగాలు వెంటనే అతడిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో పాక్ వ్యక్తి హతమయ్యాడు. అనంతరం అతడి మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు.జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడి 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై భారత్ ప్రతీకారం తీర్చుకున్న



విషయం తెలిసిందే. ఆ ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ దాడిలో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.భారత్ దాడితో రగిలిపోతున్న పాక్.. ప్రతిచర్యగా భారత్‌పై ఏక్షణమైనా దాడులు చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ముఖ్యంగా రాజస్థాన్ రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేశాయి. అంతేకాదు బహిరంగ సభలపై కూడా నిషేధం విధించాయి. పాక్‌తో రెండు రాష్ట్రాల సరిహద్దులను పూర్తిగా మూసివేశారు. సరిహద్దు వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే కాల్పులు జరిపేలా భద్రతా దళాలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# ముఖంపై వృద్ధాప్య ఛాయలు పెరిగిపోయాయా..? ఈ చిట్కాలను పాటిస్తే ముడతలు తగ్గుతాయి..!

వయస్సు మీద పడుతున్న కొద్దీ సాధారణంగా ఎవరికైనా సరే ముఖంపై ముడతలు ఏర్పడుతుంటాయి. ఇది సహజమే. వయస్సు పెరిగే కొద్దీ చర్మం తన సహజ సాగే గుణాన్ని కోల్పోతుంది. దీంతో ముఖంపైనే కాదు శరీరంలో ఇతర చోట్ల కూడా ముడతలు వస్తాయి. అయితే కొందరికి వృద్ధాప్యం రాకపోయినా సరే యుక్త వయస్సులో ఉన్నప్పటికీ ముఖం ముడతలు పడినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, సరైన టైముకు భోజనం చేయకపోవడం, పోషకాహార లోపం, మద్యం ఎక్కువగా సేవించడం, పొగ తాగడం, రాత్రి పూట ఆలస్యంగా నిద్రించడం, థైరాయిడ్, డయాబెటిస్ వంటి అంశాల వల్ల చాలా మందికి యుక్త వయస్సులోనే ముఖంపై ముడతలు వస్తుంటాయి. అయితే కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ ముడతలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలంటే..కొబ్బరినూనె..ముఖంపై ఏర్పడే ముడతలతోపాటు మొటిమలు, మచ్చలను తగ్గించడంలో కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది. ఇది చర్మానికి సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది. పొడిబారడం తగ్గుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. కొబ్బరినూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా కొబ్బరినూనెను తీసుకుని వేడి చేసి ముఖం, మెడ, మోచేతులపై రాయాలి. రాత్రి పూట ఇలా చేసి ఉదయం



కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే కచ్చితంగా ఫలితం ఉంటుంది. కొబ్బరినూనెకు బదులుగా మీరు ఆలివ్ ఆయిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఈ నూనెలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి తేమను అందిస్తాయి. ముఖంపై ఉండే ముడతలను తగ్గిస్తాయి.కలబంద..చర్మానికి మేలు చేయడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబందలో చర్మాన్ని సంరక్షించే గుణాలు ఉంటాయి. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా తాజా కలబంద గుజ్జును తీసుకుని ముఖానికి నేరుగా అప్లై చేయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే ఫలితం ఉంటుంది. అరటి పండుతో ఫేస్ మాస్క్ వేసి కూడా ఉపయోగించవచ్చు. అరటి పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మం సాగే గుణాన్ని పెంచుతాయి. దీని వల్ల ముడతలు తగ్గిపోతాయి. కొద్దిగా అరటి పండును నలిపి ముఖానికి నేరుగా అప్లై చేయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. అవసరం అయితే అందులో కాస్త తేనె లేదా పెరుగు కలిపి రాసుకోవచ్చు. ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పివోకె స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !




ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాంయగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ద ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

# పాక్‌తో సరిహద్దుల వద్ద నిఘా



**● రాజస్థాన్ సరిహద్దు మూసివేత ● వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక**

**న్యూఢిల్లీ,మే8:** ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది.




సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచా రాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాం తాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# ఇంకెన్నాళ్లు.. కౌలు రైతుల కన్నీళ్లు!

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి.రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ)-వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో



91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుండి. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. అందుకు ప్రభుత్వాలు అనేక కారణాలు చెప్తున్నా ప్రధానంగా సరైన రీతిలో భూరికార్డులు లేవని, భూయజమానులు వీలునామా ఇవ్వడంలో ముందుకు రావడం లేదని, క్షేత్రస్థాయిలో కౌలు రైతులను గుర్తించడంలో సమస్యలు ఉన్నాయని, కౌలు రైతులు స్థిరంగా ఒకే భూమిపై సాగును చేయటం లేదని వారు సాగు నిరంతరం మారుతుందని ప్రభుత్వాలు పేర్కొంటున్నాయి.

## చొరబాటుకు యత్నం..పాక్ జాతీయుడిని కాల్చివేసిన బీఎస్ఎఫ్



**ఢిల్లీః** భారత్‌లోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్ కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు కాల్చి వేశారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్ లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో ఈ ఘటన జరిగింది. చీకటిలో ఉద్దేశపూర్వకంగానే ఆ వ్యక్తి దూసుకు రావడాన్ని గమనించి ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అతని దగ్గర నుంచి పాకిస్థాన్‌లో తయారైన వ్యవసాయ రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ విరుచుకు పడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఈ తరుణంలో సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచు కొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు పెంచారు.రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరి స్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. పంజాబ్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. ఈ పరిణామాల వేళ భారత వాయుసేన అత్యంత అప్రమత్తత పాటిస్తోంది.

## పంజాబ్‌లోని పొలాల్లో రాకెట్ శకలాలు..

**పరిశీలించేందుకు వెళ్లిన సైన్యం..!**



**ఢిల్లీః** పంజాబ్ లోని పొలాల్లో ఓ క్షిపణి శకలాలను గుర్తించారు. పాక్‌లోని ఉగ్రస్థావరా లపై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన వేళ బుధవారం రాత్రి ఈ ప్రదేశంలో భారీ చప్పుడు వచ్చిందని.. ఆ తర్వాత విద్యు త్తు సరఫరా నిలిచిపోయినట్లు స్థానికు లు చెబుతున్నారు. ఈ శకలాల ను జేతువాల్,మఖాన్ విండి, పంధేర్ వద్ద పొలాల్లో గుర్తించినట్లు వెల్లడించారు. "పేలుడు తర్వాత చుట్టుపక్కల మొత్తం భయం నెలకొంది. మిసైల్ శకలాలు జేతువాల్‌లోని పొలాల్లో పడ్డాయి" అని ప్రకాశ్ సింగ్ అనే స్థానికుడు పేర్కొన్నాడు. మరోవైపు దీనికి సమీపంలోని మఖాన్ విండి గ్రామస్థులు కూడా తమ పొలాల్లో రాకెట్ శకలాలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సైనిక దళాలు కూడా అక్కడకు చేరుకొన్నాయి. ఈ గ్రామం అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి సమీపంలోని ఓ పొలంలో దాదాపు ఆరు అడుగుల పొడవైన శకలం కూడా ఉండటం గమనార్హం. ఈ విషయాన్ని పంజాబ్ పోలీసులు కూడా ధ్రువీకరించారు.

## భారత వ్యతిరేక ప్రచారాన్ని ఉపేక్షించొద్దు..

**రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం**



**ఢిల్లీః** సామాజిక మాధ్యమా ల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది.

## బీజాపూర్‌లో ఎదురు కాల్పులు..

**8మంది మావోయిస్టులు మృతి**




**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహదుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, మావోయిస్టు ఎస్‌జెడ్‌సీఎం బండి ప్రకాశ్ ఉన్నట్లు సమాచారం. చంద్రన్న తలపై రూ.కోటి రివార్డు ఉంది. బీజాపూర్ జిల్లా ఉసూర్ ప్రాంతంలోని లంకపల్లె అడవుల్లో ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.

## అసోంలో అనుమానాస్పద డ్రోన్ స్వాధీనం



**ఢిల్లీః** అసోం లోని శ్రీభూమి జిల్లాలో అనుమా నాస్పద డ్రోన్ ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో దాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కుషియారా నదికి కేవలం 50 మీటర్ల దూరంలోని చోరా కురి ప్రాంతంలో డ్రోన్ లభ్యమైంది. ఒక ఇంటి పైభాగంలో నల్ల రంగు డ్రోన్ ని చూడగానే స్థానికులు అధికారులకు సమాచారమందించారు.ఆ డ్రోన్ చైనాలో తయారయ్యిందని పోలీసులు గుర్తించారు. శ్రీభూమి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పార్థ ప్రోతిమ్ దాస్ మాట్లాడుతూ.. డ్రోన్ సరిహద్దు దాటి వచ్చిందని అనుమానిస్తున్నామన్నారు."ఒక ఇంటి పైభాగంలో నల్ల రంగు డ్రోన్ దొరికిందని చోరాకురి ప్రాంతం నుండి మాకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మేడ్ ఇన్ చైనా అని డ్రోన్ పైన ఉంది. అది సరిహద్దు దాటి వచ్చిందని మేము అనుమానిస్తున్నాం. ఆ డ్రోన్‌ను విశ్లేషిస్తున్నాం" అని పార్థ ప్రోతిమ్ దాస్ అన్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

## మా సహనాన్ని పరీక్షించొద్దు - పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్



**ఢిల్లీః** పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి.ఈ క్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. 'నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్'లో మాట్లాడుతూ దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు."మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు.మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. సైన్యంపై ప్రశంసలు..భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేక మంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించా యని ప్రశంసించారు. సామాన్యులకు ఎటువంటి నష్టం వాటిల్ల కుండా ఈ ఆపరేషన్ చేపట్టామని,అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు.

## ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది: బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్



**లండన్ః** పహల్గాం ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాద సంస్థలపై దాడి చేసే హక్కు భారత్‌కు పూర్తిగా ఉందని బ్రిటన్ ఎంపీ ప్రీతి పటేల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆమె అక్కడి హౌస్ ఆఫ్ కామన్స్‌లో మాట్లాడారు. ఈసందర్భంగా పహల్గాం బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.'పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులను అన్యాయంగా, క్రూరంగా చంపేశారు. ఈ దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇది ఉగ్రవాద చర్య. భారత్‌లో ఉగ్రవాద చర్యల కారణంగా దెబ్బతిన్న ముంబయి, న్యూఢిల్లీల జాబితాలో ఇప్పుడు పహల్గాం కూడా చేరింది. ఆత్మరక్షణ కోసం పోరాడే హక్కు భారత్‌కు ఉంది. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణమైన పాకిస్థాన్ (Pakistan)లోని ఉగ్రవాదుల స్థావరాలనే భారత్ లక్ష్యంగా చేసుకుంది. యూకే, భారత్‌ల మధ్య దీర్ఘకాలిక భద్రతా సహకార ఒప్పందాలు ఉన్నాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్‌కు బ్రిటన్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలి' అని ఆమె పిలుపునిచ్చారు.పాక్ ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తయ్యిబా భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడినట్లు చరిత్ర స్పష్టం చేస్తోందని పటేల్ అన్నారు. ఈ ఉగ్రవాద సంస్థకు హమాస్‌తో సంబంధాలు ఉన్నాయని ఇటీవల నివేదికలు వెలువడినట్లు వెల్లడించారు. యూకే దాని మిత్రదేశాల ప్రయోజనాలకు ముప్పు కలిగించేలా ఏ ఉగ్రవాద సంస్థలు ప్రస్తుతం పాక్‌లో చురుకుగా ఉన్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. పాక్ ప్రతీకారానికి ప్రయత్నించొద్దు.. భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా చట్టసభ సభ్యుడు రో ఖన్నా స్పందించారు. ఈసందర్భంగా పాకిస్థాన్ ప్రతీకారానికి ప్రయత్నించొద్దని పిలుపునిచ్చారు. భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొనాలని కోరారు. ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. పాక్‌లో ప్రస్తుతం నిజాయతీ కలిగిన స్వరం లేదని విమర్శించిన ఆయన ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌ను నియంతగా అభివర్ణించారు.

## 'లాహోర్‌ను వీడండి'.. అమెరికా హెచ్చరిక..!




**వాషింగ్టన్ః** లాహోర్‌లో పాక్ మోహరించిన హెచ్‌క్యూ9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ రాడార్లను భారత్ ధ్వంసం చేయడంతో.. అమెరికా ఒక్కసారిగా అప్రమత్తమైంది. తమ దేశ పౌరులు ఎవరైనా ఉంటే..తక్షణమే లాహోర్‌ను విడిచి వెళ్లిపోవాలని అడ్వైజరీ జారీ చేసింది.ఈ మేరకు పాక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. నగరంలో పేలుళ్లు, డ్రోన్ల కూల్చివేతలు చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొందని పేర్కొంది. తమ సిబ్బందిని షెల్టర్‌లోకి తరలించినట్లు వెల్లడించింది.బుధవారం రాత్రి పాకిస్థాన్ భారత్‌లోని 15 నగరాలు లక్ష్యంగా దాడులు మొదలుపెట్టడంతో మన గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని సకాలంలో అడ్డుకొన్నాయి.ఈ విషయాన్ని భారత ప్రభుత్వం ధ్రువీకరించింది.గురువారం ఉదయం నుంచి పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో వరుసగా పేలుళ్లు చోటు చేసుకొంటుండంతో తీవ్ర గందరగోళం నెలకొంది. యుద్ధ భయంతో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజి 7శాతం పతన మైంది. దీంతో ట్రేడింగ్‌ను కొద్దిసేపు ఆపేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 రంగంలోకి దిగింది.నిన్నరాత్రి పాక్ ప్రయోగించిన చాలా ఆయు ధాలను ఇది నిర్వీర్యం చేసింది. ఇక తాజాగా రావల్పిండిలోని క్రికెట్ మైదానంలో కూడా పేలుడు జరిగినట్లు సమాచారం. ఇక్కడ పాకిస్థాన్ లీగ్ మ్యాచ్ రాత్రికి జరగాల్సి ఉంది. నేటి మధ్యాహ్నం కరాచీ, గుజ్రాన్‌వాలా, చక్వాల్, అట్టోక్,కరాచీ, చోర్,బవహాల్పూర్, మినవాలి..తదితర ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. కానీ, వీటిపై భారత ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

## గగన్‌యాన్ వ్యోమగామిని వెనక్కి పిలిచిన వాయుసేన




**ఢిల్లీః** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరిట ఉగ్రస్థావరాల ను ధ్వంసం చేసింది. పాక్‌తో నెలకొన్న ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గగన్‌యాన్ వ్యోమగామి అజిత్ కృష్ణన్‌ను వాయుసేన వెనక్కి పిలిపించింది. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం వాయుసేన నుంచి ఎంపికైన వారిలో అజిత్ కూడా ఒకరు. తాజాగా దిల్లీలో నిర్వహించిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన.. ఈ విషయాన్ని ధ్రువీకరించారు. "ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఐఏఎఫ్ నుంచి నాకు పిలుపొచ్చింది" అని తెలిపారు.
వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా.. గగన్‌యాన్ యాత్రకు ఎంపికయ్యారు. భారత నేల నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందం వీరే. 2027లో ఈ యాత్ర జరగనుంది. దీనికోసం అజిత్, అంగద్ ప్రస్తుతం భారత్‌లో శిక్షణ పొందుతుండగా.. శుభాంశు శుక్లా, నాయర్ అమెరికాలో శిక్షణ తీసుకుంటున్నారు. అజిత్.. 2003లో ఐఏఎఫ్‌లో చేరారు. వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నారు. 2900 గంటలకు పైగా పలురకాల యుద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఆయన సొంతం. ఇదిలాఉంటే.. మరో వ్యోమగామి మే 29న శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనం కానున్నారు.మంగళవారం రాత్రి దాటాక క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ బలగాలు విరుచుకుపడ్డాయి. మన సరిహద్దులకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయి. పెద్దసంఖ్యలో ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఇంత భారీస్థాయిలో దాడులు చేసినా తన బాధ్యతను భారత్ మరిచిపోలేదు. ఎక్కడా పాక్ సైనిక స్థావరాలపైగానీ, పౌరుల నివాసాలపైగానీ దాడి చేయలేదు. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడలేదు. ప్రపంచానికి ముప్పుగా ఉన్న ఉగ్రవాద మూలాలను పెకిలించడానికే ప్రాధాన్యమిచ్చింది.

## అధిక ధరపై ఫిర్యాదు చేసినందుకు ప్రయాణికుడిపై దాడి..

**స్పందించిన రైల్వే శాఖ**



**ఢిల్లీః** రైళ్లు, రైల్వే స్టేషన్లలో విక్రయించే పానీయాలు, ఆహార పదార్థాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిం చాల్సి ఉన్నా.. కొందరు దాన్ని పెడచెవిన పెడుతూ అధిక ధరకు విక్రయిస్తుంటారు. ఇదే తరహాలో వాటర్ బాటిల్‌ను నిర్దేశిత ధర కంటే ఎక్కువగా వసూలు చేశారంటూ ఓ ప్రయాణికుడు ఫిర్యాదు చేయడంతో క్యాటరింగ్ సిబ్బంది అతడిపై దాడి చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో రైల్వే శాఖ చర్యలకు ఉపక్రమించింది.మే 7న హేమకుంత్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. థర్డ్ ఏసీ బోగీలో ప్రయాణిస్తున్న విశాల్ అనే యూట్యూబర్.. తన ప్రయాణంలో వాటర్ బాటిల్‌ను కొనుగోలు చేశాడు. అధిక ధరకు విక్రయించడంతో 'రైల్ మదద్' యాప్‌లో రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న క్యాటరింగ్ సిబ్బంది గుంపుగా ప్రయాణికుడి సీటు వద్దకు చేరుకొని అతడితో దురుసుగా వ్యవహరించారు. పై బెర్త్‌లో ఉన్న అతడిని కిందకు దిగాలంటూ వాగ్వాదానికి దిగడం తో పాటు అతడిపై దాడికి పాల్పడ్డారు.క్యాటరింగ్ సిబ్బందితో జరిగిన వాగ్వాదాన్ని తన ఫోన్‌లో చిత్రీకరించాడు. దాన్ని 'మిస్టర్ విశాల్' పేరిట నిర్వహిస్తున్న తన సొంత యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేశాడు. ఈ వీడియోను 'స్కిన్ డాక్టర్' అనే మరో ఎక్స్ హ్యాండిల్ రీపోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేయడంతో రైల్వే శాఖ కూడా స్పందించింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రైల్వే శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. సంబంధిత క్యాటరర్‌కు రూ.5 లక్షలు జరిమానా విధించింది. దాడికి పాల్పడిన వారిపై కథువా జీఆర్‌పీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొంది. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపింది. సత్వరం స్పందించినందుకు రైల్వే శాఖకు కొందరు నెటిజన్లు కృతజ్ఞతలు తెలుపగా..మరికొందరు కఠిన చర్యలు తీసుకోకుంటే ఫిర్యాదు చేసేందుకు ప్రయాణికులు వెనకాడే పరిస్థితి నెలకొంటుందని కామెంట్లు పెట్టారు.

## తక్షణమే యుద్ధం ఆపేయండి..
## భారత్ - పాకిస్తాన్‌కు యురోపియన్ యూనియన్ సూచన



**ఢిల్లీః** జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరాయి. పెహల్గాం దాడికి ప్రతీకారంగా ఇటీవల పీవోకేలోని ఉగ్ర స్థావారాలపై భారత బలగాలు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ క్రమంలోనే భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఓవైపు సరిహద్దుల్లో ఇరు దేశాల బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకుండగా..మరోవైపు డ్రోన్ దాడులతో హడలెత్తిస్తున్నారు.ఈ క్రమంలోనే రెండు దేశాలకు యూరోపియన్ యూనియన్ కీలక సూచనలు చేసింది. రెండు దేశాలు తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని చెప్పింది. పెహల్గాంలో అమాయక పౌరులను విచక్షణారహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులు శిక్షార్హులు అని అభిప్రాయపడింది. ప్రజలను చంపిన ఉగ్రవాదులను మట్టుబెట్టే న్యాయమైన హక్కు భారత్‌తో పాటు ప్రతీ దేశానికి ఉందని పేర్కొంది. ఉగ్రవాద చర్యలు సహించరానివి అని వెల్లడించింది. ఇదిలా ఉండగా.. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో అటాక్ చేసిన పాక్‌కు భారీ షాక్ తగిలింది. పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం నిర్వీర్యం చేసింది. అంతేకాదు.. రావల్పిండిలోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌పై, క్రికెట్ మైదానంపై డ్రోన్ దాడి చేసింది. డ్రోన్ దాడితో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడిలో పాకిస్తాన్.. చైనా నుంచి తెప్పించుకున్న హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాకిస్థాన్ పై భారత్ డిజిటల్ యుద్ధం... ఇకపై అవన్నీ బ్యాన్!



**ఢిల్లీ:** దాయాది దేశం పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్ ఇచ్చింది. పాకిస్థాన్ కు చెందిన వెబ్ కంటెంట్ పై కేంద్రం బ్యాన్ విధించింది. ఈ మేరకు ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు, టీవీ ఛానల్స్‌కు ఆదేశాలు జారీ చేసింది.పాకిస్థాన్ దేశాని కి చెందిన పాటలు, సినిమాలు, ఓటీటీ కంటెంట్ అన్నింటిని బ్యాన్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.పాడ్ కాస్ట్‌లు ప్రసారం చేసినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా తక్షణమే ఈ నిషేదం అమలు లోకి వస్తుందని ప్రకటిం చింది.ఇదిలా ఉంటే ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే.దీంతో ఇప్పటికే పాకిస్థాన్‌కు సంబంధించిన పలువురు సెలబ్రె టీల అకౌంట్లను, రెచ్చగొట్టే మరియు తప్పుడు కంటెంట్ ప్రచారం చేసేవారి సోషల్ మీడియా అకౌంట్లను బ్యాన్ చేసింది.తాజా నిర్ణయంతో ఆ దేశ కంటెంట్ పూర్తిగా భారత్‌లో కనిపిం చకుండా పోతుంది.

# ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా మారుస్తాం: మంత్రి నారా లోకేశ్




**తిరుపతి:** ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుం దని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు."ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది""ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం" అని లోకేశ్ అన్నారు.

# విద్యుత్‌శాఖలో జగన్ రూ.1.25 లక్షల కోట్ల అప్పు.. వ్యవస్థను నాశనం చేశారు: మంత్రి గొట్టిపాటి



**అమరావతి:** దేశ భద్రత కోసం ప్రజ లంతా ఒకటవుతుంటే..రాష్ట్రం బాగు కోసం మాజీ సీఎం జగన్‌కు మాత్రం మనసు రావట్లే దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండి పడ్డారు. సొంత మీడియా ద్వారా జగన్ అసత్యా లు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ విశ్వసించర న్నారు.వైకాపా ప్రభుత్వం పీక్ అవర్స్‌లో విద్యుత్‌ను యూనిట్‌కు రూ.9.38కు కొనుగోలు చేసిందని చెప్పారు. పీక్ అవర్స్‌లోనూ తమ ప్రభుత్వం రూ.4.60కే విద్యుత్ కొనుగోలు చేస్తోందని వివరించారు. జగన్ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ.5.12కు కొనేందుకు ఒప్పందం చేసుకుందని..సెకీ నుంచి రూ.2.49కు కొనుగోలు చేసిందనేది అవాస్తవమని పేర్కొన్నారు."రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న యాక్సిన్ రెన్యూవబుల్ ఎనర్జీ-బ్రూక్ ఫీల్డ్ ఒప్పందంతో ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. యాక్సిన్-బ్రూక్ ఫీల్డ్ సంస్థ రైతుల నుంచి 1,700 ఎకరాలు లీజు తీసుకుంటుంది. ఎకరాకు రూ.31 వేలు లీజు చెల్లించేలా ఒప్పందం జరిగింది. ప్రతి రెండేళ్లకు లీజును 5 శాతం పెంచేలా ఒప్పందం కుదిరింది. గతంలో విద్యుత్ శాఖపై రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసి జగన్ నాశనం చేశారు. గత ప్రభుత్వం పెంచిన ఛార్జీలను ప్రజలు ఇప్పటికీ చెల్లించాల్సి వస్తోంది" అని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# ఎల్‌జీకి స్వాగతం.. సీఎం చంద్రబాబు ట్వీట్



**అమరావతి:** ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

# ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్..

**మృతుల్లో అనంతపురం ఎంపీ సోదరి**

**అనంతపురం :** ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో మృతుల సంఖ్య ఆరుకి చేరింది. వీరిలో ఇద్దరు ఏపీ వాసులు ఉన్నారు.మరొకరు గాయపడ్డారు.అనంతపురం ఎం పీ లక్ష్మీనారాయణ సోదరి వేదవతితో పాటు విజయారెడ్డి అనే మహిళ ఈ ప్రమాదంలో మృతి చెందినట్లు అధికారులు నిర్ధరించారు. వేదవతి భర్త భాస్కర్ గాయాలతో బయటపడ్డారు. దీంతో ఆయన్ను చికిత్స నిమిత్తం రుషికేశ్ ఎయిమ్స్‌కు తరలించారు.గురువారం ఉదయం పర్యాకులతో వెళ్తున్న ఓ ప్రైవేటు హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు.

# నీటిపారుదల శాఖ అతిథి గృహం వద్ద తగలబడిన కారు



**శ్రీశైలం:** శ్రీశైలం మండలం సున్నిపెంట నీటి పారుదల శాఖ అతిథి గృహం వద్ద కారు తగల బడింది. ఇవాళ సాయంత్రం 5 గంటల సమయం లో ఒక్కసారి గా కారు బానెట్లో పొగ రావడం, అంతలోనే మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.ఈ క్రమంలో రాజేష్ ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు.కానీ సరైన సమయంలో రాకపోవడంతో కారు పూర్తిగా తగల బడింది.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ రాజేష్ వివరణ మేరకు షార్ట్ సర్క్యూట్ తోనే కారు తగలబ డినట్లు తెలిపారు.కళ్ళముందే నీటిపారుదల అతిథి గృహం వద్ద కారు మంటల్లో కాలి పోతున్న ప్పటికీ సరియైన సమయానికి ఫైర్ ఇంజన్ రాకపోవడంతో పూర్తిగా తగలబడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసు వివరాలివ్వండి: సిట్‌కు ఈడీ లేఖ




**ఢిల్లీ:** దాయాది దేశం పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్ ఇచ్చింది. పాకిస్థాన్ కు చెందిన వెబ్ కంటెంట్ పై కేంద్రం బ్యాన్ విధించింది. ఈ మేరకు ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు, టీవీ ఛానల్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. పాకిస్థాన్ దేశానికి చెందిన పాటలు, సినిమాలు, ఓటీటీ కంటెంట్ అన్నింటిని బ్యాన్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాడ్ కాస్ట్‌లు ప్రసారం చేసినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా తక్షణమే ఈ నిషేదం అమలులోకి వస్తుందని ప్రకటించింది.ఇదిలా ఉంటే ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే పాకిస్థాన్ కు సంబంధించిన పలువురు సెలబ్రెటీల అకౌంట్లను, రెచ్చగొట్టే మరియు తప్పుడు కంటెంట్ ప్రచారం చేసేవారి సోషల్ మీడియా అకౌంట్లను బ్యాన్ చేసింది. తాజా నిర్ణయంతో ఆ దేశ కంటెంట్ పూర్తిగా భారత్ లో కనిపించకుండా పోతుంది.

# 'ఆ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలి'.. ప్రభుత్వానికి కీలక సూచనలు



**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఏపీ విజయానంద్, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. ఈ మేరకు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానానికి ఆమోదం తెలిపారు.భారత్ ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'విజయవంతం పై రాష్ట్ర కేబినెట్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. సిందూర్ అనే పేరుతో అందరి సెంటిమెంట్‌ను టచ్ చేశారంటూ మంత్రి వర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ మంత్రివర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పథకాలకు ఆ పేర్లు పెట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పథకాలకు క్యాచీగా ఉండే పేర్లు పెట్టాలని కేబినెట్ మీటింగ్‌లో పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాల దృష్ట్యా విశాఖతో పాటు ఇతర తీర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఏపీ మద్యం కుంభకోణంకేసులో నిందితులకు సుప్రీంలో ఎదురు దెబ్బ




**ఢిల్లీ:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి,బాలాజీ గోవిందప్పకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.వాదనల సందర్భంగా.. హైకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు సుప్రీం కోర్టులో మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలు చేశారని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు.ఆ పిటిషన్ ఇప్పుడు విచారణార్హం కాదని పేర్కొన్నారు. హైకోర్టు తాజాగా ముందస్తు బెయిల్ నిరాకరించినందున నిందితులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను సవరించాలని.. లేదా కొత్త పిటిషన్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఈక్రమంలో కొత్తగా మరోసారి పిటిషన్ దాఖలు చేయడానికి అనుమతివ్వాలని ధర్మాసనాన్ని నిందితులు కోరగా..జస్టిస్ పార్దీవాలా ధర్మాసనం అనుమతించింది.మరోవైపు ఈ నెల 13వ తేదీ వరకైనా మధ్యంతర రక్షణ కల్పించాలని నిందితుల తరపు న్యాయవాదులు అభ్యర్థించారు.మధ్యంతర రక్షణ ఇవ్వడం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది.మిమ్మల్ని మీరే రక్షించు కోవాలని వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది. అసలేం జరిగిందంటే..వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో..నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి,జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి,భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఇప్పటివరకూ 30 మందిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానాన్ని సిద్ధం చేయాల నే కుట్రకు రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణ లో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున కీలక పాత్ర పోషించిన ప్రధాన నిందితుడు(ఏ1) రాజ్ కెసిరెడ్డి, వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి తదితరుల తో కలిసి ఈ ముగ్గురూ కుంభకోణంలో అన్ని స్థాయుల్లోనూ భాగస్వాములయ్యారని, మద్యం సిండికేట్‌లో వీరిదీ ప్రధాన పాత్రేనని సిట్ ఇప్పటికే గుర్తించింది. విజయవాడలో సిట్ అధికారుల సోదాలు..విజయవాడలోని వెటర్నరీ కాలనీలో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. జగన్‌కు అప్పటి కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి కేఎన్ఆర్ నివాసాల్లో తనిఖీలు చేశారు.

# దేశ సమైక్యతకు, సైనికులా ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదు : ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట :** దేశ సమైక్యతకు, సైనికులా ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కలిసి విలేకరులతో మాట్లాడారు. పాకిస్తాన్ దేశంపై దాడికి ప్రయత్నిస్తే సైన్యం ధీటుగా బదులిచ్చారని అన్నారు. దేశ గగనతలంలోకి ప్రవేశించడం గగనమనే విధంగా సైనికులు ప్రహార కాస్తూ దాడులను తిప్పికొడుతున్నారని తెలిపారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరిట సైన్యం విరోచిత పోరాటానికి భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన, వార్తలు ప్రచురించిన, సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన సహించేది లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ భారతమాత నుదుట సింధూరమేనని భారత మహిళల నుదిటి సిందూరమేనని తెలిపారు. దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర వరకు తరిమికొడుతామన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులకు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యుద్ధ సమయంలో సైన్యాన్ని తక్కువ చేసి చూపించడం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాసంగారి వెంకట్, కాసునగొట్టు సంతోష్. కొత్తపల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతిమ సంస్కారాలకు పాక్ ఆర్మీ : ఎంపీ లావు



**అమరావతి:** ఆపరేషన్ సిందూర్ పై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడిన అంశాల గురించి టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆర్మీ ఫోర్స్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించామని, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా ఎలా అటాక్ చేశారన్న దానిని రాజ్ నాథ్ వివరించారని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నందుకు ఆర్మీ అధికారులకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ ఆర్మీ ఉగ్రవాదుల అంతిమ సంస్కారాలకు ఎలా వెళ్లారో చెప్పారన్నారు. భారతీయులుగా అందరం కలసికట్టుగా ఉండాల్సిన సమయం అని, ఇండియన్ ఆర్మీకి అందరం మద్దతుగా నిలబడుదామని కోరారు. అలాగే పాక్ పై ఒత్తిడి తీసుకువచ్చేలా వారికి అందుతున్న నిధులు, ప్రపంచ బ్యాంకుల నుంచి అందుతున్న సహాయాన్ని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని చర్చించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఇద్దరు మహిళా అధికారులు మీడియా బ్రీఫింగ్ లో పాల్గొన్న విషయాన్ని అందరూ ప్రశంసించారన్నారు.భారత సైన్యం మనోధైర్యాన్ని దెబ్బతీసేలా కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చర్చించామన్నారు. కాగా.. పాక్ ఎదురు దాడులకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని, ఇప్పటి వరకూ ఎంతమంది టెర్రరిస్టులు చనిపోయారన్నదానిపై స్పష్టమైన సమాచారం లేదన్నారు. పాక్ సైన్యం భారత పౌరుల్ని టార్గెట్ చేస్తోందని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించామని ఎంపీ లావు తెలిపారు.

# పాకిస్తాన్ వెళ్తున్నాను.. యుద్ధాన్ని ఆపేస్తా..!

**కేఏపాల్ సంచలన వ్యాఖ్యలు**



**అనంతపురం:** భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపుతానని ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.భారత్,పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో తాజాగా ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది.రాత్రి పగలు అనే తేడా లేకుండా భారత్, పాకిస్తాన్ మధ్య చర్చలు జరుపుతున్నట్లు కేఏపాల్ అన్నారు.ఇటీవల రహస్యంగా మూడు రోజుల పాటు అమెరికాలో ఉన్న పెద్ద నాయకులను కలిసినట్లు తెలిపారు. యుద్ధాన్ని ఆపే శక్తి తనకే ఉందని వారు చెప్పినట్లు వివరించారు. దాడుల నేపథ్యంలో మే 10 శనివారం ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలను కలిసిన తర్వాత ఆదివారం పాకిస్తాన్ వెళ్తున్నట్లు చెప్పుకొచ్చారు.పాకిస్తాన్ యుద్ధం ఆపే ప్రయత్నంలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2002లో తను పాకిస్తాన్ వెళ్లినట్లు గుర్తుకు చేశారు.భారత్ కేవలం టెర్రరిస్టులను మాత్రమే టార్గెట్ చేస్తోందని వెల్లడించారు. అదే విధంగా ఏపీ మాజీ సీఎం జగన్ గురించి కేఏపాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.జగన్ అసలు క్రిస్టియన్ కాదని,జగన్ చిన్న జీయర్ స్వామి భక్తుడని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన ఆశీర్వాదం తీసుకోలేదు కాబట్టే గత ఎన్నికల్లో జగన్ చిత్తుగా ఓడి పోయారని విమర్శించారు. ఇక పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేశారనే కోణంలో దర్యాప్తు చేయాలంటూ తను హైకోర్టును కోరినట్లు తెలిపారు.

# రాష్ట్రంలోని ఆ ఉద్యోగులకు సెలవులు రద్దు.. ఉత్తర్వులు జారీ



**అమరావతి:** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు సంబంధించి భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు నిర్వహించిన విషయం తెలి సిందే.ఈ తరుణంలో భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే జిల్లా, ప్రాంతీ య, సామాజిక ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు, ఇతర సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.ఈ క్రమంలో వైద్యులకు పలు కీలక సూచనలు చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హాస్పిటల్ సూపరిటెండ్‌లకు సూచించింది. అత్యవసర సమయంలో ఎలా వైద్యం అందించాలనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించాలని తెలిపారు. ఆక్సిజన్ సదుపా యాన్ని మెరుగుపరచాలని ఉన్నతాధికారులు వైద్యులను ఆదేశించారు. ఇక, తెలంగాణలో మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్ లోని స్టాఫ్‌ల సెలవులను రద్దు చేసింది. అవసర మైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హాస్పిటల్ సూపరిటెండ్‌లకు సూచించింది. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు రద్దు చేసుకోవాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మూన్నాళ్ళ ముచ్చటేనా సారూ



**గోపాలపట్నం:** హలో సారూ ఇది మూన్నాళ్ళ ముచ్చటేనా అంటూ ప్రశ్నిస్తున్నారు పబ్లిక్ పోలీసులను, గత నెలలో పబ్లిక్ లో అంటే బహిరంగ ప్రదేశాలలో సిగరెట్ కాల్చడం చేస్తే అప్పటికప్పుడే సదరు స్మోకర్ కు జరిమానా విదించి సిగరెట్ ప్రియులను హడలెత్తించారు పోలీసులు, బయట ప్రదేశాలలో సిగరెట్ తాగడానికి జనం బయపడెవారు, ఇప్పుడు ఆ భయం లేదు ఎందుకంటే పోలీసులు సిగరెట్ ప్రియులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చేసినట్టున్నారు, అసలు పట్టించుకోకపోవటం వల్ల దూమపాన ప్రియులకురెక్కలొచ్చినట్టయింది, ఇది మూన్నాళ్ళ ముచ్చటేనా సారూ అంటూ పోలీసులను ప్రశ్నిస్తున్నారు పబ్లిక్.

# బాధితులను ఆదుకుని ఆసరాగా నిలవడమే రెడ్ క్రాస్ లక్ష్యం....



**భీమవరం:** యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు బాధితులను ఆదుకుని ఆసరాగా నిలవడం కోసం "రెడ్‌క్రాస్ సొసైటీ" అనే సేవా సంస్థ ఏర్పాటయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వర్రావు అన్నారు. భీమవరం మండలం రాయలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో గురువారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని, రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హంట్ జయంతిని నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలను రక్షిస్తూ శాంతిని పెంపొందించడమే రెడ్ క్రాస్ సంస్థ లక్ష్యమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, గోపిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా భావించాలని, రెడ్ క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తుందని, రకదానం చేయడానికి దాతలు ముందుకు రావాలన్నారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించి సత్కరించారు. కార్య క్రమంలో కొత్తపల్లి విజయ్ కుమార్ రాజు, గోకరాజు లక్ష్మణ రాజు, కొప్పినిడి బాబీ, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వేంకటేశ్వర స్వామివారి కళ్యాణం...



**భీమవరం:** భీమవరం కొత్త బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా గ్రంధి బాలాజీ, గౌతమి సంవర్ధిని దంపతుల చేతుల మీదుగా స్వామివారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. అనంతరం ప్రత్యేక హెూమం జరిపించారు. స్వామి వారి కళ్యాణం లో మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు, గ్రంధి రవితేజ తదితర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కాగజ్ నగర్ ఎంపీడీవో



**కాగజ్ నగర్ ప్రతినిధి:** కాగజ్ నగర్ లోని బలగా లలో జరుగుతున్న ఉపాధి హామీ పను లను గురువారం ఎంపీడీవో కోట ప్రసాద్ పరిశీ లించారు. అధికారు లు చూపిన కొలతల ప్రకారం కందకాలు తవ్వాల్సిందిగా కూలీలకు సూచిం చారు. కూలీలకు పని ప్రదేశం వద్ద మంచినీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఈజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు.

# ఈ లక్షణాలుంటే కిడ్నీలలో రాళ్ళు వెనకేసినట్టే... జాగ్రత్త!

మానవ శరీరంలో మూత్రపిండాలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి వ్యర్థాలను మన శరీరం నుండి బయటకు పంపిస్తాయి. శరీరంలో వ్యర్థాలను బయటకు పంపటంలో మూత్రపిండాల పాత్ర కీలకమైనది. అటువంటి మూత్రపిండాలను ఆరోగ్యంగా చూసుకోవలసిన అవసరం ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో చాలామంది మూత్రపిండాలలో రాళ్లు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీలలో రాళ్ళు ఉంటె కనిపించే లక్షణాలు మూత్రపిండాలలో రాళ్లు వస్తే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఎవరికైతే ఈ లక్షణాలు కనిపిస్తాయో వారు మూత్ర పిండాల విషయంలో అస్సలు అశ్రద్ధ చేయకూడదు. మూత్రపిండాలలో రాళ్లు ఉంటే నడుము నొప్పి వస్తుంది. పక్కటెముకల కింద నొప్పి లేదా పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి తరచుగా ఒక వైపున మాత్రమే వస్తుంది. ఇలా ఉంటె డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సింది పొత్తికడుపు నొప్పి పొత్తికడుపు నుంచి మన తొడల్లోకి, కాళ్ళలోకి కూడా వస్తుంది. ఈ విధంగా నొప్పి వస్తే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కిడ్నీలో రాళ్లు ఉంటే తరచుగా మూత్రం వస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జనకు వెళుతున్నట్లయితే కిడ్నీల విషయంలో వైద్యుడి వద్దకు వెళ్ళవలసిందే. ఈ ఇబ్బందులు ఉంటే కిడ్నీలలో రాళ్ళు ఉన్నట్టే కిడ్నీలలో రాళ్లు ఉంటే మూత్ర విసర్జన సమయంలో కూడా నొప్పిగా ఉంటుంది. ఒక్కోసారి మంట అనుభూతి కూడా కలుగుతుంది. సరిగ్గా మూత్ర విసర్జన కాదు. తక్కువ మూత్ర విసర్జనచేసే పరిస్థితి ఉంటుంది. నిర్లక్ష్యం చేయొద్దు. కిడ్నీలో రాళ్లు మూత్రనాళాల ద్వారా బయటకు వెళుతున్నప్పుడు మూత్రంలో రక్తం కనిపించే అవకాశం ఉంటుంది. కిడ్నీలో రాళ్లతో కలిగే నొప్పి కారణంగా అసౌకర్యం కలుగుతుంది. కడుపులో వికారంగా, వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రం ఇక కిడ్నీలో రాళ్లు పట్టించు కోకపోతే అవి ఇన్ఫెక్షన్‌కు దారి తీసే అవకాశం ఉంది. చలి జ్వరం వచ్చే పరిస్థితులు కూడా లేకపోలేదు ఇక కిడ్నీలో రాళ్లతో సంబంధం ఉన్న ఇన్ఫెక్షన్ తో మూత్రం చెడు వాసన వస్తుంది.

# భారత్ కన్నెర్ర .. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో చారిత్రక మైలురాయి....



**భీమవరం :** భారత్ కన్నెర్ర చేస్తే ఉగ్రవాద తోక ముడుచుకోవాల్సిందేనని ప్రధాని మోడీ నిరూపించారని, ఉగ్రవాదుల వ్యతిరేక పోరాటంలో భారత్ చారిత్రకంగా నిలిచిందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం ఆపరేషన్ సింధూర్ విజయంపై హర్షం తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి నరసాపురం పార్లమెంట్ ఇన్ ఛార్జ్ పేరిచర్ల సుభాష్ రాజు, అల్లూరి సాయి దుర్గరాజు, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ ఉగ్ర మూకలపై భారత్ రుద్ర తాండవం చేసిందని, ఆపరేషన్ సింధూర్ విజయవంతం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎగదొస్తున్న పాకిస్థాన్ కు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పిందని అన్నారు. చెరుకు వాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం, అరేటి ప్రకాష్, ఉండపల్లి రమేష్ నాయుడు, మాట్లాడుతూ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్" సాహసోపేత చర్యగా నిలిచిందన్నారు. పహల్గామ్ లో పర్యాటకుల మీద దాడి చేసి 26 మంది మరణానికి కారణమైన ఉగ్రవాదులకు సంబంధించి పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని శిబిరాలపైన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం సమన్వయంతో దాడులు చేసి విజయవంతం అయ్యారని అన్నారు. యూత్ క్లబ్ సభ్యులు కేవీఎన్ రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, చల్లా రాము, కలిగొట్ల గోపాల శర్మ, అడవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట:** డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో బీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళలందరికీ వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలలో 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల టీడీపీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, గ్రామశాఖ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ, చేకూరి రమేష్ రాజు, చింతా దొరబాబు, కంకటాల మురళీ కృష్ణ, అడబాల వెంకటరాజు, సలాది బాలసుబ్రహ్మణ్యం, పల్ల బాబు, తానంకి చంద్రశేఖర్, గోణం పుల్లయ్య, కేదగని గోవిందు, గిలకంశెట్టి సత్తిబాబు, గజ్జి వెంకటరమణ, పుట్టపూడి కిరణ్, వర్రె వీరబాబు, సూరిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న హెచ్ ఐ వి.. వీధి నాటికం



**విశాఖ బ్యూరో::** హెచ్‌ఐవి పట్ల సమాజంలో అందరికీ అవగాహన కలిగి ఉన్నప్పుడే వ్యాధి నిర్మూలన సాధ్యపడుతుందన్న సందేశాన్ని ఇస్తూ కళాకారులు ప్రదర్శించిన వీధి నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ శాఖ, ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ శాఖ సహకారంతో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ అధికారి నేతృత్వంలో ఎస్ వి డి ఎస్, సమీద ఎన్జీవోల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జాలారిపేట, గాంధీ బొమ్మ వద్ద ఈ వీధి నాటక ప్రదర్శన జరిగింది, హెచ్‌ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని, వారిని ముట్టుకున్న, వారు తిన్న కంచంలో మనం తిన్నా, వారి బట్టలు మనం వేసుకున్న వారికున్న హెచ్‌ఐవి మనకి సోకదని కళాకారులు నాటికలో చూపించారు, అటువంటి వారిని మనలో ఒకరిగా చూడాలి తప్పితే వారికి పట్ల వివక్ష చూపకూడదన్నారు, హెచ్‌ఐవి ఏఏ విధంగా సోకే అవకాశం ఉందో కళాకారులు నాటికలో వివరించారు, అనుమానం ఉంటే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఉన్న ఐసీటీసీ సెంటర్ కు వెళ్లి రక్త పరీక్ష చేసుకోవడం ద్వారా మనకు హెచ్‌ఐవి సోకిందో లేదో తెలుసుకోవచ్చున్నారు, హెచ్‌ఐవి సోకిందని తెలుస్తే ఏఆర్టీ సెంటర్ కి వెళ్లి డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడి, ఎక్సర్సైజులు చేస్తూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అందరి లాగే హ్యాపీగా ఎక్కువ కాలం జీవించవచ్చున్నారు, గర్భిణీ అయిన తల్లి తనకున్న హెచ్‌ఐవి బిడ్డకు సోకకుండా కాపాడుకోవాలంటే నెవర్ పిన్ సిరప్ ని వాడుతూ బిడ్డకు హెచ్‌ఐవి శోకకుండా కాపాడుకోవచ్చునని కళాకారులు నాటికలో చూపించారు, అలాగే హెచ్‌ఐవి యాక్ట్ - 2017 , హెచ్‌ఐవి టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి కూడా కళాకారులు నాటికలో వివరించారు, నగరానికి చెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు ఆదినారాయణ, కుమారి, సముద్రం, డేవిడ్ రాజ్, శివజ్యోతి, వైశాలి నాటికలో పాల్గొన్నారు, అంతకు ముందు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ అధికారి సిహెచ్ పూర్ణేంద్రబాబు ఆదేశాల మేరకు వైద్యాధికారిణి జి.పద్మజ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రాజెక్ట్ సిపిఎమ్ ఉమామహేశ్వర రావు, డాప్ కు... జిల్లా సూపర్వైజర్ బద్రి, కృష్ణ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రవి భాస్కర్, సమీద ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాదరెడ్డి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వయసులో వైద్యుడిగా సేవలందిస్తూ నిత్యం చదువుపై దృష్టి పెట్టారు



**విశాఖపట్నం :** ఆయన రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్, ఏడు పదులు దాటిన వయసు ఆయనది. ఎక్కడో మూల కూర్చొని హరే రామ హరే కృష్ణ అనుకునే వయసు ఆయనది. ఆయనకు ఆ 71 ఏళ్ల వయసు అడ్డు రాలేదు. సంకల్పము పట్టుదల ఉంటే వయసుతో సంబంధం లేదనుకున్నారు. అదేదృక్పథముతోచదువుపై ఆసక్తిపెంచు కున్నారు. ఒకవైపు ఈ వయసులో వైద్యుడిగా సేవలందిస్తూ నిత్యం చదువుపై దృష్టి పెట్టారు. ఆ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన సాంస్కృత భారతి రెండేళ్ల కోర్సు ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఆయన ఎవరో కాదు. శ్రీకాకుళం జిల్లా కవిటి గ్రామానికి చెందిన కరణం గా మంచి పేరుసంపాదించిన బందరు మోహనాంగరావు పుత్రుడు ప్రముఖ హెూమియో వైద్యుడు డాక్టర్ బి జ్ఞానానంద. అయితే ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రథమ శ్రేణి పొందిన డాక్టర్ బందరు జ్ఞానానంద మాట్లాడుతూ, చదువుకు వయసుతో సంబంధం లేదని, చదువుకునే ఆసక్తి ఉంటే ఇలాంటి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కష్ట సాధ్యంకాదన్నారు. నేటి యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి సమాజానికి ఉపయోగపడే భావి పౌరులుగా తయారవ్వాలన్నది ఆకాంక్ష అన్నారు అయితే ప్రస్తుతం విజయనగరం, హైదరాబాద్ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నాం అన్నారు. ఇక నెలలో ఒక రెండురోజులపాటు నా సొంత గ్రామమైన కవిటిలో వైద్య సేవలు అందిస్తున్నానని భవిష్యత్తులో 365 రోజులు ఇక్కడే ఉండి సేవలు అందించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన డాక్టర్ బి జ్ఞానానందకు చిన్నాన్న రిటైర్డ్ హెడ్‌మాస్టర్ బందరు ఉమామహేశ్వర రావు, కవిటి గ్రామప్రజలు ఆరంగి రాజు బెందాళం చిట్టిబాబు దిక్కల నారాయణ కిమ్మోజు కుమార్‌స్వామి తారకేశం నరసింహమూర్తి ఆచారి అనుపోజు తులసీదాస్ విశ్వబ్రాహ్మణ కమిటీ పెద్దలు అభి నందించారు

# డా. కంచర్ల అచ్యుత రావు పురస్కారం ప్రధానంచేసారు

# 'కవి కుల కిరీటి'రామజోగయ్య శాస్త్రిబిరుదు ప్రదానం చేసిన



**విశాఖపట్నం :** డా.కంచర్ - ప్రకటించిన ఎమ్మెల్యే వంశీశబ్దం ఉన్నంత వరకు ఆత్రేయ ఉంటారు: మాజీ మంత్రి గంటా సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి కి కవి కుల కిరీటి బిరుదు పురస్కారం విశాఖలో బుధవారం రాత్రి వరించింది. ఆత్రేయ స్మారక కళాపీఠం గంటి మురళీ ఆధ్వర్యంలో ఈ పురస్కార ప్రదానం జరిగింది. దక్షిణం నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఈ బిరుదు పురస్కారం ప్రకటన చేశారు. డా. కంచర్ల అచ్యుత రావు పురస్కారం ప్రధానం చేసారు. మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు సమక్షంలో గాయకులు ధీరజ్, దుర్గాప్రసాద్, శ్రావ్య, రాజేంద్రప్రసాద్, లహరి, రమేష్ పట్నాయక్, జోగారావు, సత్యశ్రీ, రమ్య తదితరులు ఆత్రేయ రామజోగయ్య శాస్త్రి లు రాసిన గేయాలు పాడేరు. డా. కంచర్ల అచ్యుత రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ జోగయ్య శాస్త్రి కి ఆత్రేయ పురస్కారం ఇవ్వడం సముచితం అన్నారు. నా సినిమాలో పాట రాయించుకోవాలని ఉందన్నారు. విశాఖకళా కారులు పెద్ద సంఖ్యలోఉన్నారన్నారు. కళ ఉన్నచోట దేవుళ్ళు ఉంటారన్నారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాస రావు మాట్లాడుతూ గంటి మురళీ నిర్వహణలో అంకిత భావం ఉంటుందన్నారు. మనసు కవి మహాకవి ఆత్రేయ పురస్కారం రామజోగయ్య శాస్త్రికి ఇవ్వడం ముదావహం అన్నారు. రవీంద్ర భారతి వంటి ప్రాంగణం మధురవాడలో ప్రారంభి స్తామన్నారు. లోదక్షిణం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 2011 లో నేను తీసిన సోలో సినిమాకు పాటలు రాసారన్నారు. నా ఐదు సినిమాల్లో రాసి కొన్ని పాటలూ పద్దారన్నారు. గొప్ప కవిగా మరింతగా రాణించాలన్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఆత్రేయ రాసి ప్రేక్షకుల్ని రాయకుండా నిర్మాతల్ని ఏడిపించారని అన్నారు. మా శర్మ మాట్లాడుతూ పదాలను పొదుపుగా వాడి ఆత్రేయ కుదిపారని అన్నారు. కన్నడలో గెలిచి తరువాత తెలుగులో గౌరవం పొందారని అన్నారు. ఎర్రాప్రగడ ప్రసాద్ మాట్లాడుతూ రామజోగయ్య శాస్త్రి సాహితీ వైశిష్ట్యాన్ని వివరించారు. బీజేపీ స్పోక్స్ పర్సన్ సుహాసిని ఆనంద్ మాట్లాడు తూ 400 సినిమాలకు పాటలు రాసిన గొప్ప మనసు కవి అన్నారు. ఎస్ ఎస్ ఎస్ ఎన్ రాజు, అవనాధ భార్గవి, పాకలపాటి సుజాత, డా. కె.తిరుమల ప్రసాద్, ఎర్రా ప్రగడ రామకృష్ణ, కొణతాల రాజు కార్యక్రమంలో మాట్లాడారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏంటి.. విరాట్ కోహ్లీ, అనుష్క మధ్య గొడవ జరిగిందా.. అందుకే ఆ అలకనా?

అనుష్క విరాట్ కోహ్లీ జంట గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. క్రేజీ జంటలలో ఈ జంటకి మంచి గుర్తింపు ఉంది. ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకోగా, వారిద్దరు కలిసినప్పుడల్లా చాలా అన్యోన్యంగా కనిపిస్తూ ఉంటారు.అయితే ఈ మధ్య కోహ్లీ చేసిన పని అనుష్కకి కోపం తెచ్చిందని అంటున్నారు. అందుకు కారణం కోహ్లీ అనుకోకుండా నటి అవనీత్ కౌర్ ఫ్యాన్ పేజీలో పోస్టు చేసిన చిత్రాన్ని లైక్ చేయడంతో సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో చర్చ నడిచింది. ఆ సమయంలో కోహ్లీ క్లారిటీ ఇచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్ అల్గోరిథం కారణంగా జరిగిందని, ఎలాంటి ఉద్దేశ్యం తనకు లేదని స్పష్టం చేశారు. కట్ చేస్తే తాజాగా బెంగళూరులోని ఎంజీ రోడ్‌లోని ఓ రెస్టారెంట్ బయట విరాట్-అనుష్క జంట డిన్నర్‌కు వస్తూ కనిపించారు..సాధారణంగా అనుష్క- విరాట్ ప్రైవేట్ స్పేస్‌లో ఎక్కడ కనిపించిన కూడా ఒకరి చేయి విడిచి ఒకరు ఉండరు. కాని తాజాగా మాత్రం అనుష్క ఫేస్ కాస్త డల్‌గా పెట్టినట్టు కనిపించింది. అంతేకాదు కారు దిగి విరాట్ .. అనుష్క కోసం వెయిట్ చేస్తూ తనకి సపోర్ట్‌గా చేయి అందించబోయాడు. కాని అనుష్క విరాట్ చేయి పట్టుకోలేదు. కారు సపోర్టుతోనే కిందకు



దిగింది. ఆ సమయంలో విరాట్ ముఖం వైపు చూడలేదు. దిగిన వెంటనే సీరియస్ గా రెస్టారెంట్ లోకి వెళ్లిపోగా, ఆమె వెనక విరాట్ వెళ్లాడు..దీంతో వాళ్లిద్దరి మధ్య ఏం జరిగిందో అర్దం కాలేదంటూ సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది.వీడియోపై నెటిజన్స్ .. “భాభి గుస్సా హై” వంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై కొంతమంది అభిమానులు ఈ వీడియోను తొలగించాలని సూచించారు, ఇది అనవసరమైన ఊహాగానాలకి తెరతీస్తుందని అంటున్నారు. కాగా, అనుష్క శర్మ తన 37వ పుట్టినరోజును మే 1న జరుపుకుంది. ఆ సందర్భంగా విరాట్ తన భార్యను “బెస్ట్ ఫ్రెండ్, లైఫ్ పార్టనర్, సేఫ్ స్పేస్, బెస్ట్ హాఫ్” అంటూ ప్రేమగా అభివర్ణించాడు. ఇక 2017లో అనుష్క శర్మ, విరాట్ కోహ్లీ ఇటలీలో వివాహం చేసుకోగా, వారికి వామికా, అకాయ్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిద్దరిని మీడియా కంట కనపడకుండా చాలా జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నారు.

## వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా.. కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ

రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం%ౌ%సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు.తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ ‘బుక్ మై షో’ తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు



మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్దామా? అన్నది తేల్చాల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది.అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటునా న్నయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## ‘మహాభారత్’లో శ్రీకృష్ణుడి రోల్ చేయాలని ఉంది : ఆమిర్ ఖాన్

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ‘మహాభారత్’ గురించి తాజాగా మాట్లాడారు. మహాభారత్ తనకు శ్రీకృష్ణుడి పాత్రలో నటించాలని ఉందని మనసులోని మాటను చెప్పుకోచ్చాడు. ఈ ఇతిహాసాన్ని భిన్నమైన రీతిలో, భారీ స్థాయిలో తెరకెక్కించాలని ఆమిర్ ఎప్పటినుంచో కలలు కంటున్న విషయం తెలిసిందే.తాజాగా జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్‌లో అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. మహాభారత్ డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి స్పందించాడు. ‘మహాభారత్’ తన జీవితకాలపు స్వప్నమని, అయితే అది చాలా కష్టమైన ప్రాజెక్ట్ అని అన్నారు. “మహాభారత్ మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపరచదు, కానీ మీరు మహాభారత్‌ను నిరాశపరచవచ్చు” అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సినిమాలో తాను ఏ పాత్ర



పోషించాలని అనుకుంటున్నారని అడిగిన ప్రశ్నకు అమీర్ ఖాన్ సమాధానమిస్తూ, “నిజానికి, కృష్ణుడు పాత్ర నన్ను బాగా ఆకర్షిస్తుంది. ఆయనంటే నాకు చాలా స్ఫూర్తి. కాబట్టి ఆ పాత్రను పోషించాలని ఉంది” అని అన్నారు. ‘మహాభారత్’ను ఒక భారీ ఫ్రాంచైజీగా రూపొందించాలని, అన్ని భాగాలు ఒకేసారి చిత్రీకరించబడతాయని, వివిధ దర్శకులు ఒక్కో భాగానికి దర్శకత్వం వహిస్తారని ఇదివరకే అమీర్ ఖాన్ తెలిపారు. మొదట్లో నిర్మాతగా మాత్రమే ఉండాలని భావించిన ఆయన, ఇప్పుడు కృష్ణుడి పాత్రపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమీర్ ఖాన్ తన తదుపరి చిత్రం ‘సితారే జమీన్ పర్’ విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న విడుదల కానుంది. ఆ తర్వాత ఆయన ‘మహాభారత్’ ప్రాజెక్ట్‌పై దృష్టి సారించే అవకాశం ఉంది. కృష్ణుడి పాత్రలో అమీర్ ఖాన్‌ను చూడటానికి అభిమానులు ఎంతగానో

## నా కొడుకు దేవుడితో మాట్లాడాడు : శైలేష్ కొలను

స్టార్ నటుడు నాని నటించిన తాజా చిత్రం ‘హిట్- 3’ (హిట్ : ది థర్డ్ కేస్) బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టి రూ.150 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఇంతటి ఘనవిజయం సాధించిన సందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. ఈ విషయాన్ని ఎక్స్‌లో తెలుపుతూ తన కొడుకు అభయ్ దేవుడితో మాట్లాడడంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు.నిన్న తిరుమలలో నా జీవితంలోనే అద్భుతమైన దర్శనం చేసుకున్నాను. నా కొడుకు అభయ్‌కి ధన్యవాదాలు. రాత్రి స్వాతి, నేను మా గదిలో ఉండగా, అకస్మాత్తుగా అభయ్ ఏదో మాట్లాడుతున్నట్లు విన్నాము. వాడు ఒక స్వామి వారి తాళపు చెవి గుత్తిని పట్టుకుని, ఆ స్వామిని తమ ఇంటికి వచ్చి తమతో ఉండమని అడుగుతూ ఉండటం చూసి మేమిద్దరం



ఆశ్చర్యపోయాము. వాడు ఎంతటి అమాయకత్వంతో దేవుడితో మాట్లాడుతున్నాడో చూస్తుంటే చాలా ప్రత్యేకంగా అనిపించింది. ఈ ఉదయం మేము దర్శనం పూర్తి చేసుకుని బయలుదేరుతుండగా, అక్కడి అర్చకులు అభయ్‌ని తిరిగి పిలిచి మమ్మల్ని అందరినీ అక్కడ 10 నిమిషాలు ఉండమని చెప్పారు. తిరుమల గర్భగుడిలో 10 నిమిషాలు!! ఇది కలలో కూడా ఊహించలేనిదిగా అనిపించింది. అభయ్‌కి ఆ భగవంతుడు ఇచ్చిన బహుమతిలా అనిపించింది. నమో వేంకటేశాయ. అంటూ శైలేష్ రాసుకోచ్చాడు.

## నటుడు మృతి.. ఆగిపోయిన ‘కాంతార 2’ షూటింగ్

కాంతార 2 షూటింగ్‌లో విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కేరళకు చెందిన కపిల్ (32) అనే నటుడు ఉడుపి జిల్లాలోని కొల్లూరు సమీపంలో ప్రవహించే సౌపర్ణిక నదిలో కొట్టుకుపోయి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కాంతారా 2 సినిమా చిత్రీకరణ ముగిసిన తర్వాత కపిల్ తన స్నేహితులతో కలిసి సౌపర్ణిక నదిలో ఈతకు వెళ్లాడు. అయితే, దురదృష్టవశాత్తు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. వెంటనే అక్కడున్న వారు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ, కపిల్‌ను రక్షించలేకపోయారు. ఈ సంఘటనతో కాంతారా 2 చిత్ర బృందం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. మరోవైపు కొల్లూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలావుంటే కపిల్ మృతిపై చిత్రయూనిట్ సంతాపం తెలుపుతూ.. షూటింగ్ ఆపినట్లు తెలుస్తుంది.



త్వరలోనే మళ్లీ షూటింగ్ ప్రారంభించనున్నట్లు సమాచారం. అయితే కాంతార ఛాప్టర్ 1 షూటింగ్ ఆగిపోవడం ఇది కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా పలు వివాదాలతో వార్తల్లో నిలిచింది. గతంలో కొల్లూరులో జూనియర్ ఆర్టిస్టులు ప్రయాణిస్తున్న బస్సు బోల్తా పడటం, భారీ గాలులు, వర్షాల కారణంగా సినిమా సెట్ ధ్వంసం కావడం వంటి సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా, సినిమా చిత్రీకరణ సమయంలో పర్యావరణానికి నష్టం కలిగించారనే ఆరోపణలపై చిత్ర బృందం అటవీ శాఖ విచారణను కూడా ఎదుర్కొంది.

## జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ ఉంటుందా.. క్లారిటీ ఇదే!

చిరంజీవి, శ్రీదేవి జంటగా నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి మే 9, 1990న విడుదలై ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ చిత్రం అప్పుడు ఇప్పుడు ప్రేక్షకులని అలరిస్తూనే ఉంటుంది. కల్ట్ క్లాసిక్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి టూరిస్ట్ గైడ్‌గా, లెజెండరీ శ్రీదేవి ఇంద్రజ పాత్రను పోషించారు. అమ్రిష్ పూరి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామి రెడ్డి, బేబీ షాలిని, బేబీ షామిలీ వంటి వారు కీలక పాత్రలలో నటించి మెప్పించారు. నిర్మాత సి. అశ్విని దత్ తన ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.తెలుగు సినిమా చరిత్రలోనే జగదేకవీరుడు అతిలోకసుందరి ఓ తుఫాన్ అనే చెప్పాలి. రేపటితో ఈ చిత్రం



విడుదలై 30 యేళ్లు అవుతుంది. ప్రస్తుతం మూవీకి సంబంధించి జోరుగా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. అయితే అందరిలో ఓ చిన్న డౌట్ మిగిలిపోయింది. ఉంగరం ఏమైంది? ఉంగరం మింగిన చేప ఏమైంది? అని తాజాగా రామ్ చరణ్ కూడా ఇదే ప్రశ్న అడిగారు. అంటే సీక్వెల్ ఉంటే అందులో దీని గురించి ఏమైన వివరణ ఇస్తారేమో అని అందరు అనుకున్నారు. రీరిలీజ్ సందర్భంగా రాఘవేంద్ర రావు, చిరంజీవి, అశ్వినీదత్ కలిసి ఓ ఇంటర్వ్యూ చేసి దాన్ని రిలీజ్ చేయగా ఆ ఇంటర్వ్యూ ఇప్పుడు నెట్టింట బాగా వైరలవుతోంది.అందులో రాఘవేంద్రరరావు సీక్వెల్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. శ్రీదేవిని మరొకరితో రీప్లేస్ చేయడం అసాధ్యమని, ఇళయరాజా సాంగ్స్ ను మళ్లీ ఆ రేంజ్‌లో రీక్రియేట్ చేయలేమని కుండబద్దలు కొట్టి మరీ చెప్పారు. దాంతో జగదేకవీరుడు సీక్వెల్ ప్లాన్ మానుకోవడం బెటర్ అని తెలుస్తుంది. చిత్రానికి ‘మాస్ట్రో’ ఇళయరాజా అయితే ఎవర్ గ్రీన్ సంగీతాన్ని, పాటల్ని అందించారు. ఈ చిత్రంలోని పాటలు నేటికీ తెలుగు ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటాయి. ఈ మూవీకి కథను యండమూరి వీరేంద్రనాథ్.. స్క్రీన్‌ప్లేను జంధ్యాల అందించారు. మే 9 నుంచి 2%ఈ, 3ఈ% ఫార్మాట్లలో ఈ చిత్రం ప్రేక్షకులని పలకరించనుంది.

# రెట్రో’ లాభాల నుంచి రూ.10 కోట్లు విరాళం ప్రకటించిన సూర్య

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన రెట్రో చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే మిశ్రమ స్పందనలను అందుకున్న విషయం తెలిసిందే. తెలుగులో ఈ సినిమాకు నెగిటివ్ టాక్ వచ్చిన తమిళంలో మాత్రం మంచి టాక్‌ను తెచ్చుకుంది. ఇటీవల ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది.అయితే ‘రెట్రో’ సాధించిన విజయం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సూర్య.. ఈ సినిమా లాభాల నుంచి రూ. 10 కోట్లను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయన తన అగరం ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థుల విద్య కోసం అందజేయనున్నారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ రెట్రో సినిమా విజయం




సాధించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆకాంక్షతోనే తాను అగరం ఫౌండేషన్ స్థాపించానని, నేను ఇవ్వబోతున్న ఈ విరాళం మరింత మంది విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య ఒక ఆయుధంతో పాటు ఒక రక్ష వంటిదని ఆయన పేర్కొన్నారు.సూర్య 2006లో అగరం ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ సంస్థ తమిళనాడులోని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన రెట్రో చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తోంది.

## ‘లాల్ సింగ్ చడ్డా’కు నేను పారితోషికం తీసుకోలేదు : ఆమిర్ ఖాన్


బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన చిత్రాలలో ‘లాల్ సింగ్ చడ్డా ఒకటి. మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ఈ సినిమాను తెరకెక్కించాడు. అయితే ఎన్నో అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దాదాపు రూ.180 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు ?130 కోట్ల వసూళ్లు మాత్రమే రాబట్టింది. అయితే ఈ సినిమా పరజయం పొందిన తర్వాత ఆమిర్ ఖాన్ మళ్లీ తెరపై కనిపించలేదు. ప్రస్తుతం సితారే జమీన్ పర్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇదిలావుంటే తాను లాల్ సింగ్ చడ్డా సినిమాకు ఎలాంటి పారితోషికం తీసుకోలేదని తెలిపాడు ఆమిర్ ఖాన్. ఆ సినిమా లాభాలు ఆర్జించలేదని




అందుకే తాను పారితోషికం తీసుకోలేదని సినిమా వైఫల్యానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.నా పారితోషికం సినిమా లాభాల నుంచి వస్తుంది. ఒకవేళ సినిమా లాభాలు పొందకపోతే, నాకు డబ్బులు రావు. ఉదాహరణకు, లాల్ సింగ్ చడ్డా ఫ్లాప్ అయ్యింది. నాకు డబ్బులు రాలేదు. దాని గురించి నేను చింతించను. ఇది చాలా సరైన నియమం. నా సినిమా విఫలమైతే, నేను బాధ్యత తీసుకోవాలి కదా అంటూ ఆమిర్ చెప్పుకోచ్చాడు. అయితే, సినిమా ఫ్లాప్ అయితే నటీనటులకు వారి వేతనం నిరాకరించడానికి దీనిని ఉదాహరణగా చూపకూడదని ఆమిర్ పేర్కొన్నారు.కాగా, ‘లాల్ సింగ్ చడ్డా’ 2022 ఆగస్టు 11న విడుదలైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన ఈ హిందీ కామెడీ-డ్రామా చిత్రం 1994లో వచ్చిన అమెరికన్ క్లాసిక్ ‘ఫారెస్ట్ గంప్’ యొక్క అధికారిక రీమేక్. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్ సరసన కరీనా కపూర్ ఖాన్, నాగ చైతన్య, మోనా సింగ్ మరియు మానవ్ విజ్ ముఖ్య పాత్రల్లో నటించారు.

## శోభిత ప్రెగ్నెన్సీపై నెట్టింట జోరుగా ప్రచారాలు.. క్లారిటీ ఇచ్చిన ముద్దుగుమ్మ

ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇక వారు పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు నెట్టింట తెగ ప్రచారాలు సాగుతున్నాయి. శోభితా ధూళిపాళ్ల, లావణ్య త్రిపాఠిలు ప్రగ్నెంట్ అంటూ కొన్ని వార్తలు రాగా, ఆ వార్తలని నిజం చేసింది లావణ్య త్రిపాఠి. సోషల్ మీడియా ద్వారా వారు త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు తెలియజేశారు. ఇక శోభిత కూడా ప్రగ్నెంట్ అంటూ ప్రచారాలు సాగుతున్న సమయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన %ౌాఎజుూ% -2025 సమ్మెట్లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టుకొని కనిపించడంతో ప్రగ్నెన్సీ రూమర్స్ ఎక్కువయ్యాయి.ఈ క్రమంలో శోభిత ప్రగ్నెన్సీపై ఆమె టీమ్ స్పందించింది. ‘గుడ్ న్యూస్ ’ ఒట్టి పుకారు మాత్రమే. శోభిత పర్సనల్ లైఫ్ గురించి వినిపిపస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటూ ఆమె టీమ్ తెలియజేసింది.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861